


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


## ముందుచూపు!

-మునిసిపాలిటీల్లో ఆశావాహుల సందడి మొదలయ్యింది.




సంపుటి : 14 | సంచిక : 23 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 20-01-2026 | పేజీలు :12 | వెల :03/-


# మరోసారి పోలీస్ కస్టడీకి పిన్నెల్లి సోదరులు




పల్నాడు జిల్లా, జనవరి19

పల్నాడు జిల్లా గుండ్లపాడు జంట హత్యల కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న పిన్నెల్లి సోదరులను పల్నాడు జిల్లా పోలీసులు మరోసారి కస్టడీలోకి తీసుకోనున్నారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ,పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలను మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ మాచర్ల న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. మాచర్ల న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల ప్రకారం..ఈ నెల 20, 21, 22 తేదీల్లో మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి పిన్నెల్లి సోదరులను అప్పగించనున్నారు. జంట హత్యల కేసులో కీలక ఆధారాలు సేకరించేందుకు ఈ కస్టడీ అవసరమని పోలీసులు కోర్టును కోరగా, న్యాయస్థానం అనుమతి మంజూరు చేసింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. హరీష్‌రావుకు నోటీసులు

జనవరి19 పల్లె వెలుగు




బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ నోటీసులు ఇచ్చింది.తెలంగాణ రాష్ట్ర ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ నోటీసులు ఇచ్చింది. మంగళవారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని హరీష్ రావుకు పంపిన నోటీసుల్లో పేర్కొంది. ఈ కేసులో ఇతర నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా హరీష్ రావుకు సిట్ నోటీసులు పంపించింది.ఇటీవల ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు విచారణపై దర్యాప్తు సంస్థను సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఇప్పటికే రెండు వారాల కస్టడీకి అనుమతించామని, ఇంకెంత కాలం విచారణ కొనసాగిస్తారని ప్రశ్నించింది. ఈ కేసులో విచారించడానికి ఇంకా ఏమి మిగిలి ఉందని ప్రశ్నించింది. ప్రభాకర్ రావు విచారణను త్వరగా పూర్తి చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.

# జాతరకు రోడ్లు బాగుపడేనా?

-మక్కువ-సాలూరు రోడ్డులో పాయకపాడు సమీపంలో అధ్వానంగా ఉన్న దృశ్యం

- వారం రోజుల్లో శంబర ఉత్సవాలు
- అధ్వానంగా రహదారులు
- ఎక్కడికక్కడే గోతులు, రాళ్లు



మక్కువరూరల్, జనవరి 19

ఉత్తరాంధ్రలో రెండో అతిపెద్ద అమ్మవారి ఉత్సవంగా పేరుగాంచిన శంబర పోలమాంబ జాతర మరో వారం రోజుల్లో ప్రారంభంకానుంది. ఈ నెల 26, 27, 28 తేదీల్లో ఈ జాతరను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే, భక్తుల రాకపోకలకు అవసరమైన రోడ్లను బాగు చేసేందుకు ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. శంబరకు వచ్చే రోడ్లు గోతులు, రాళ్లతో నిండి ఉండడంతో భక్తుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.ఇదీ పరిస్థితి..శంబర జాతరకు వచ్చే భక్తులకు రెండు రోడ్లే ప్రధానమైనవి. ఒకటి సాలూరు-మక్కువ రహదారి, మరొకటి బొబ్బిలి-మక్కువ రోడ్డు. ప్రస్తుతం ఈ రెండు కూడా అధ్వానంగా ఉన్నాయి. శంబర జాతరకు విజయనగరం, ఎస్.కోట, రాజాం, శ్రీకాకుళం తదితర ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులను నడపనుంది. ఈ మేరకు రోడ్లను బాగు చేయాలని మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. కానీ, కొంతమంది అధికారులు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

# మున్సిపోల్స్ టికెట్ల వేట

- ఆశావహుల ముమ్మర ప్రయత్నాలు
- రిజర్వేషన్ అనుకూలించని అభ్యర్థులు ఇతర వార్డుల కోసం అన్వేషణ
- పలకరింపులతో ఎన్నికల ప్రచారం షురూ

కాగజ్‌నగర్ టౌన్, జనవరి 19 :




మున్సి పల్ ఎన్నికలకు సంబంధించిన వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు కావటంతో జిల్లాలో ఆయా పార్టీల్లో రాజకీయ సమీకరణలు తెరపైకి వచ్చాయి. ఈ సారి మున్సి పల్ ఎన్నికల్లో పోటీ పార్టీల మధ్య కంటే పార్టీల లోపలే ఎక్కువగా కన్పిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి టికెట్ల కోసం ఆశావహుల కదలికలు ముమ్మరమయ్యాయి. నాలుగురోజుల క్రితం జిల్లా కేంద్రంలో రెండు మున్సిపాలిటీలకు సంబంధించిన చైర్మన్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ప్రకటించారు. దీంతోటికెట్టు కోసం ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

### -సామాజిక సమీకరణాలే కీలకం..

రిజర్వేషన్ అనుకూలంచని వారు తమకు అనుకూలంగా ఉన్న ఇతర వార్డుల నుంచి బరిలో ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు సంబంధిత పార్టీ నాయకులపై ఒత్తిడి తెస్తున్నారు. ఆశావహుల సంఖ్య పెరుగుతుండటంతో పోటీ పెరిగింది. టికెట్లు దక్కించుకునేందుకు ఆశావహులు పార్టీ కార్యాలయాలు, జిల్లా స్థాయి నాయకుల చుట్టూ తిరుగుతున్నారు·

# ఫిబ్రవరి 12 సమ్మెను జయప్రదం చేయండి

అమరావతి బ్యూరో-పల్లె వెలుగు

రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక, రైతు సంఘాల పిలుపు. : లేబర్ కోడ్‌ల అమలుకు నిరసనగా వచ్చేనెల 12వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వివిధ కార్మిక, రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. విజయవాడలోని బాలోత్సవ్ భవనంలో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఈ సమావేశంలో నేతలు విమర్శించారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీ

- అదనపు చార్జీలు వసూలు
- ప్రయాణికులపై తప్పని భారం
- ఆర్టీసీ సర్వీసులు చాలక ఇబ్బందులు

పార్వతీపురం, జనవరి 19:



బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు జనాలతో రద్దీగా మారుతున్నాయి. ఇదే అదునుగా ప్రైవేట్ బస్సుల యజమానులు ప్రయాణికులను నిలువుదోపిడీ చేస్తున్నారు. ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని అదనపు చార్జీలు వసూలు చేస్తూ వారి జేబులను గుల్లచేస్తున్నారు. ఏకంగా టిక్కెట్‌పై మూడు, నాలుగు రెట్లు వసూలు చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. విజయవాడ, హైదరాబాద్, బెంగళూర్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు. రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లు వేసినప్పటికీ రిజర్వేషన్లు దొరక్క, తత్కాల్ టిక్కెట్లు లభించక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారంతా ప్రైవేటు బస్సులనే ఆశ్రయిస్తున్నారు. లగేజీ ఎక్కించేందుకు సౌలభ్యం ఉండడంతో వీటి వైపు మొగ్గు చూపుతున్నారు.

# ఇప్పుడు సమయం ఆసన్నమైంది

-పల్లె వెలుగు



గ్రీన్‌ల్యాండ్ నుండి 'రష్యా ముప్పు'ను దూరం చేయడానికి డెన్మార్క్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కానీ ఇప్పుడు సమయం ఆసన్నమైందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదివారం పేర్కొన్నారు. గ్రీన్‌ల్యాండ్‌పై రష్యా ముప్పును దూరం చేయాలి అని నాటో 20 ఏళ్లుగా డెన్మార్క్‌ను హెచ్చరిస్తోందని, కానీ డెన్మార్క్ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ట్రంప్ తన సోషల్‌మీడియా వెబ్‌సైట్ ట్రూత్‌లో ఒక పోస్ట్‌లో తెలిపారు. ఇప్పుడు సమయం ఆసన్నమైందని, చర్యలు తీసుకుంటామని అన్నారు. అయితే ట్రంప్ బెదిరింపులను డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్‌లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. గ్రీన్‌ల్యాండ్ అమ్మకానికి లేదని, అమెరికాలో భాగం కావాలనుకోవడం లేదని స్పష్టం చేశాయి. మరోవైపు గ్రీన్‌ల్యాండ్ స్వాధీనానికి మద్దతు ఇవ్వని యూరోపియన్ యూనియన్ దేశాలపై ట్రంప్ 10శాతం సుంకాలు విధించారు. దీంతో అమెరికాలో గతంలో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని ఆమోదించేందుకు యూరోపియన్ పార్లమెంట్ తిరస్కరించింది. జీరో-టారిఫ్ ఒప్పందం ముందుకు తీసుకువెళ్లడం సాధ్యపడదని, ప్రతిచర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంటామని పార్లమెంట్ సభ్యులు హెచ్చరించారు.

# కుబేరుల చేతుల్లోనే అధికారం

1. రాజకీయంలోనూ పైచేయి
2. సోషల్ మీడియా వేదికలు వారివే
3. పెరుగుతోన్న తీవ్ర అసమానతలు

# ఫార్మా ఎగుమతులు రూ.1.84 లక్షల కోట్లు

కీలక మార్కెట్లుగా నైజీరియా, బ్రెజిల్



న్యూఢిల్లీ: పల్లె వెలుగు

సుంకాల పోటు ఉన్నా భారత ఫార్మా ఎగుమతులు జోరందుకున్నాయి. ప్రస్తు త ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి ఎనిమిది నెలల్లోనే ఈ ఎగుమతులు 2,048 కోట్ల డాలర్లకు (సుమారు రూ.1.84 లక్షల కోట్లు) చేరాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ఇది ఆరున్నర శాతం ఎక్కువని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార వర్గాలు చెప్పాయి. నైజీరియా, బ్రెజిల్ దేశాలకు ఎగుమతులు మరింత వేగం పుంజుకున్నాయి. గత ఏడాది ఏప్రిల్-నవంబరు మధ్య కాలంలో మన దేశం నుంచి నైజీరియా 17.9 కోట్ల డాలర్లు, బ్రెజిల్ 10 కోట్ల డాలర్ల విలువైన ఔషధాలను దిగుమతి చేసుకున్నాయి. ప్రస్తుతం మన దేశ ఫార్మా ఎగుమతుల్లో నైజీరియా వాటా 14 శాతానికి చేరింది. ట్రంప్ సుంకాల భయం ఉన్నప్పటికీ ఆ ప్రభావం అమెరికాకు జరిగే మన ఫార్మా ఎగుమతులపై ఏమాత్రం పడలేదు. దీంతో గత ఏడాది ఏప్రిల్-నవంబరు మధ్య కాలంలో మన మొత్తం ఫార్మా ఎగుమతుల్లో 31 శాతం వాటాతో అమెరికా అగ్రస్థానంలో నిలిచింది. ప్రస్తుతం అభివృద్ధి చెందిన ఫ్రాన్స్, నెదర్లాండ్, కెనడా, జర్మనీ, దక్షిణాఫ్రికా వంటి దేశాలూ భారత్ నుంచి పెద్ద మొత్తంలో ఔషధాలు దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఎనిమిది నెలల్లో నెదర్లాండ్‌కు భారత ఫార్మా ఎగుమతులు, గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 5.8 కోట్ల డాలర్లు పెరిగినట్టు వాణిజ్య మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. ఈ వృద్ధి రేటు ఇలానే కొనసాగితే గత ఆర్థిక సంవత్సరం నమోదైన 3,047 కోట్ల డాలర్లతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మన ఫార్మా ఎగుమతులు 9 నుంచి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాల అంచనా.

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

మంగళవారం 20-01-2026


## బండి ఆత్మకూరు, సింగవరం గ్రామాలలో పశువైద్య శిబిరాలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 19:**
పశువులు గొర్రెలు వ్యాధుల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యగా చర్యలు చేపట్టినందుకుగాను పశుసంవర్ధక శాఖ ఆరోగ్య శిబిరాలను నిర్వహించే చర్యలను చేపట్టింది. ఇందులో భాగంగా సోమవారం బండి ఆత్మకూరు సింగవరం గ్రామాలలో ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. శిబిరంలో 146 పెద్ద పశువులకు, 64 దూడలకు, 480 గొర్రెలు, మరియు మేకలకు నట్టల నివారణ మందులను త్రాగించడం జరిగింది. 33 పశువులకు గర్భకోశ సంబంధిత కేసులు 122 సాధారణ కేసుల తో పాటు, 50 పశువులకు గోమార్ల మందులను పిచికారి చేయించారు. పశు భీమా కార్యక్రమం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు అనూష, జోష్నా దేవి, జూనియర్ వెటర్నరీ అధికారి సాయి చంద్ వెటర్నరీ అసిస్టెంట్ పాపిరెడ్డి ఆహాలు జయశ్రీ, అర్జున్, శివశంకర్స,స తీష్,ఉమా, ప్రసన్న, సమీరా, మరియు రమేష్ లు పాల్గొన్నారు.

# ఘనంగా యోగివేమన జయంతి వేడుకలు





**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
సమాజంలోని అసమానతలను తన పద్యాలతో ఎండగట్టిన గొప్ప సంఘ సంస్కర్త, ప్రజాకవి యోగివేమన అని వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కొనియాడారు. సోమవారం కల్లూరు అర్బన్ పరిధిలోని 32వ వార్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్, భాషా హోటల్ సమీపంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ యోగివేమన భగవాన్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..సామాజిక విప్లవకారుడు: వేమన కేవలం కవి మాత్రమే కాదు, సమాజంలోని మూఢనమ్మకాలను, అంటరానితనాన్ని పారద్రోలడానికి కృషి చేసిన గొప్ప యోగీశ్వరుడని పేర్కొన్నారు.సమానత్వ స్ఫూర్తి: మానవజాతిలో స్త్రీ, పురుష భేదం లేదని, అందరూ సమానులేనని చాటిచెప్పిన మహనీయుడని కొనియాడారు.సరళమైన సాహిత్యం: పండితులకే కాకుండా సామాన్య ప్రజలకు కూడా అర్థమయ్యే రీతిలో 5 వేలకు పైగా పద్యాలను రచించి, తెలుగు సాహిత్యాన్ని ప్రజల చెంతకు చేర్చిన ఘనత వేమనకే దక్కుతుందన్నారు. తెలుగు వారు ఉన్నంత కాలం వేమన పద్యం సజీవంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, శ్రీధర్ రెడ్డి, స్థానిక నేతలు, వేమన భక్తులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అందరూ కలిసి వేమన బోధనలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

# సోలార్ విద్యుత్ పవర్ గ్రిడ్ కు అనుసంధానం పై అవగాహన సదస్సు





**పాణ్యం జనవరి 19 పల్లె వెలుగు :**
సోలార్ విద్యుత్ ను పవర్ గ్రిడ్ కు అనుసంధానం చేయటంపై అవగాహన సదస్సును ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రారంభించారు.ఈ ఈ ఈ విభాగం ఆధ్వర్యంలో డిజైన్ అండ్ ప్రాక్టికల్ ఇన్సైడ్స్ ఇన్ టూ డిజిటల్ కంట్రోలర్ బేస్డ్ ఐలాండ్ డిటెక్షన్ ఫర్ పీవీ గ్రిడ్ సిస్టం అనే అంశంపై ఆరు రోజులపాటు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య వక్తలు వరంగల్ ఎన్ఐటి అసోసియేట్ ప్రొఫెసర్ వెంకటరమణ, నాయక్ నేషనల్ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సాంకేతిక నిపుణులు అన్వేష్ సోలార్ విద్యుత్తు పవర్ గ్రిడ్ కు ఎలా అనుసంధానం చేయాలో వివరించారు.విద్యుత్ నాణ్యతను ఎలా పెంచుకోవాలో వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్, డీన్ డాక్టర్ రామిరెడ్డి, హెచ్ ఓ డి డాక్టర్ నాగ భాస్కర్ రెడ్డి, కోఆర్డినేటర్లు డాక్టర్ సూర్యకుమారి,డాక్టర్ లెనిన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాపక్షం ‘పల్లె వెలుగు‘ సమాజానికి అది దిక్సూచి!

**-జి.ఎన్.ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ నాగేశ్వరయ్య**

**-ఘనంగా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
నిజాయితీతో కూడిన జర్నలిజానికి పల్లె వెలుగు దినపత్రిక మారుపేరుగా నిలుస్తోందని జి.ఎన్.ఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ నాగేశ్వరయ్య కొనియాడారు. సోమవారం స్థానిక జి.ఎన్.ఆర్ హాస్పిటల్ ఆవరణలో పల్లె వెలుగు పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరయ్య మాట్లాడుతూ పత్రికా విలువలను ఉద్దేశించి పలు కీలక వ్యాఖ్యలు చేశారు:సామాన్యుడి గొంతుక: పల్లెల్లోని సమస్యలను అక్షరబద్ధం చేస్తూ, పాలకుల దృష్టికి తీసుకువెళ్లడంలో పల్లె వెలుగు అగ్రగామిగా నిలుస్తోందని ప్రశంసించారు.విలువైన సమాచారం: నేటి వేగవంతమైన కాలంలో ప్రజలకు నాణ్యమైన, నమ్మదగ్గ వార్తలను అందించడం గొప్ప విషయమని, ఆ బాధ్యతను పల్లె వెలుగు సమర్థవంతంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు.వృత్తి పట్ల నిబద్ధత: వార్తా సేకరణలో నిబద్ధతతో పనిచేస్తున్న బ్యూరో ప్రతినిధులను అభినందించారు. రానున్న రోజుల్లో పత్రిక మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.పాల్గొన్న ప్రముఖులు:(ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేంద్ర మాట్లాడుతూ.. పత్రికలు సమాజానికి అద్దం పడతాయని, పల్లె వెలుగు ఆ దిశగా పయనించడం శుభపరిణామమని అన్నారు. కార్యక్రమంలో హాస్పిటల్ మెయింటెనెన్స్ మేనేజర్ కుమార్, పల్లె వెలుగు బ్యూరో నాగేంద్రుడు, ప్రతినిధి మల్లికార్జున మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విసుగెత్తిస్తున్న దోమలు





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 19:**
బండి ఆత్మకూరు మండలంలో గత వారం రోజులుగా దోమలు విజృంభిస్తున్నాయి. పొద్దుగూగితే చాలు ప్రజల మీద దోమలు దాడి చేస్తూ ఉండటంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. దోమల దాడి అధికం కావడంతో దోమల పట్ల ప్రజలు విసుగు చెందుతున్నారు. దోమ కాటుకు గురవుతున్న ప్రజలు దురదలతో పాటు దద్దుర్లకు గురవుతూ నానా తంటాలు పడుతున్నారు. పొద్దుగూగితే చాలు దోమలు దాడి చేస్తానని భయంతో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావడానికి భయపడే పరిస్థితులు నిలబడి ఉన్నాయి. దోమలను నివారించడంలోనూ చర్యలు చేపట్టడంలోనూ పంచాయతీ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. అధికారుల పనితీరు పట్ల ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారు. దోమలు అధికం కావడానికి ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడమేనని మలేరియా అధికారులు పేర్కొంటున్నారు. ఇళ్ళ ముందర ఉన్న పాత టైర్లు కొబ్బరి చిప్పలు గచ్చులు తదితర వాటిలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమల ఉత్పత్తి పెరుగుతుందని పేర్కొంటున్నారు. ఇలాంటి వాటిలలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు గుడ్లు పెడతాయని, లార్వా దశ ధర వారం రోజుల్లో దోమలుగా మారిపోతాయని పేర్కొంటున్నారు ఒక్కొక్క దోమ వేయి గుడ్లు పెడుతుందని దీనివల్ల, ఈ కారణంగా వేలాదిగా దోమలు పుట్టుకొస్తాయని పేర్కొంటున్నారు. ఇళ్లలో ఉన్న ఫ్రిజ్జులలో నీరు నిల్వ ఉండటం వల్ల అక్కడ కూడా దోమలు వృద్ధి చెందుతాయని అంటున్నారు. ఒక్కొక్క దోమ జీవితకాల 28 రోజులు ఉంటుందని మలేరియా అధికారులు చెబుతున్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ఇళ్ళ ముందర ఉన్న నీటి నిల్వలను ఉండకుండా చూసుకోవాలని దీనివల్ల దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉండదని పేర్కొంటున్నారు. ఇలాంటి విషయాలపై మలేరియా శాఖకు చెందిన అధికారులు గ్రామాలలో తిరిగి ప్రజలకు ఇలాంటి విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. దోమల దాడిని తప్పించుకునేందుకు గతంలో వాడేవారని వాటి వాడకా న్ని కూడా ప్రజలు తగ్గించారని అంటున్నారు. గ్రామాల చుట్టుపక్కల పంట పొలాలు సాగు అధికం కావడంతో దోమలు అధికంగా వ్యాప్తి చెందుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.అయితే దోమలను నివారించేందుకు గ్రామాలలో కచ్చితంగా వాకింగ్ పనులను చేయించాలని మండల ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సంపద సృష్టించి పేదల చేతికి చేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-మధిర అభివృద్ధి దిశగా కీలక అడుగులు: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**మధిర, జనవరి 19 పల్లె వెలుగు**
రాష్ట్రంలో సంపదను పెంచి పేదల చేతికి చేర్చడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళల స్వావలంబన కోసం వడ్డీ లేని రుణాలు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వంటి పథకాలతో సంక్షేమ పాలనను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.రాష్ట్రంలోని పిల్లలు ప్రపంచంతో పోటీపడేలా విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, నాణ్యమైన విద్య ద్వారా భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేస్తున్నామని అన్నారు.

# విలేకరి జాకిర్ ఇంటి పై మంత్రి అనుచరుల దాడి యత్నం హేయం

**నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి.**
**జర్నలిస్టులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలం.**
**సీపీఐ జిల్లా ఎన్. రంగనాయుడు ఆగ్రహం.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

రాజకీయ నాయకుల అవినీతిని ఎండగడుతున్న జర్నలిస్టులపై భౌతిక దాడులకు దిగడం దుర్మార్గమని, ప్రజాస్వామ్యంలో గొంతు నొక్కే ప్రయత్నాలు సాగవని సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు హెచ్చరించారు. నంద్యాల పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో నివసిస్తున్న ఏపీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు, యూట్యూబ్ ఛానల్ విలేకరి జాకీర్ ఇంటిపై శనివారం అర్ధరాత్రి మంత్రి ఫరూక్ అనుచరులు జరిపిన హల్‌చల్‌ను ఆయన తీవ్రంగా ఖండించారు. సోమవారం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ తో కలిసి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ.. నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఫరూక్ పీఏల అక్రమ సంపాదనపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పలేక, వార్తలు రాస్తున్న విలేకరులను భయభ్రాంతులకు గురిచేయడం పిరికిపంద చర్య అని అర్ధరాత్రి పూట విలేకరి ఇంటి తలుపులు బాది, కుటుంబ సభ్యులను భయాందోళనకు గురిచేయడం అరాచక పాలనకు నంద్యాల పట్టణంలో నూతన సంస్కృతానికి నిదర్శనమని. సాక్షాత్తూ రాష్ట్ర మంత్రి అనుచరులే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సిగ్గుచేటని జాకీర్ కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిందితులు అక్కడి నుండి పరారయ్యారని, ఇంతవరకు వారిని ఎందుకు అరెస్టు చేయలేదని ఆయన ప్రశ్నించారు. బాధితులు ఫిర్యాదు చేసినా అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు వెనకడుగు వేయడం సరికాదని తక్షణమే నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పై నాయకులుడిమాండ్ చేశారు.. నంద్యాల జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల రక్షణ కోసం సీపీఐ ఎప్పుడూ ముందుంటుందని, రిపోర్టర్ జాకీర్ కుటుంబానికి తమ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఆయన ఇంటిపై దాడి చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ఏ.ఆర్ సిబ్బంది పట్టుదలతో ఈ మొబిలైజేషన్ కార్యక్రమంలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి.**
**విధులు సమర్థవంతంగా ఎలా నిర్వహించవచ్చో దిశానిర్ధేశం.**
**నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుఘంధర్ బాబు**





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా సాయుధ పోలీసు బలగాలు ఏర్పాటు చేసిన "మొబిలైజేషన్ " ప్రారంబ కార్యక్రమం నంద్యాల జిల్లా పోలీసు ఆఫీసు ఎదురుగా గల మైదానంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుఘంధర్ బాబు పాల్గొని చట్ట పరిదిలో జరుగుచున్న మార్పులు శాంతిభద్రతలో కొత్తగా తలెత్తే సమస్యలపట్ల అవగాహన కలిగి ఉండాలని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని నిరంతరం మన వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని రాబోయే రోజులలో మన విధులలో మనం ఎదుర్కొనబోయే అవరోదాలను అదిగమించే విదంగా వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని తెలియజేశారు.జిల్లా సాయుధ పోలీసు బలగాలు ఈ కార్యక్రమంను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందికి తెలియజేశారు. ఏ.ఆర్ సిబ్బందికి ప్రతీ ఏటా మొబలైజేషన్ కార్యక్రమం అనేది ఒక రీఫ్రెష్మెంట్ కోర్స్ లాంటిదని మీదైనందిన విధులలో మెరుగుపరుచుకునేందుకు విధులలో నైపుణ్యం, ఫిజికల్ ఫిట్ నెస్ ను మెరుగుపరచడం జరగాలని,ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకునేందుకు ఈ మొబలైజేషన్ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు.పోలీసుల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్థవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలౌతుందన్నారు. ఇందులో భాగంగా ఏ.ఆర్ సిబ్బందికి అందరికీ మెడికల్ క్యాంపు నిర్వహించి సిబ్బంది అందరికీ పరీక్షలు చేయించమని తెలిపారు. సిబ్బంది అందరూ ఆరోగ్యంగా ఉండడానికి యోగా, ధ్యానం గురించి ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు.ఫైరింగ్ , డ్రిల్ , కవాతు, మాబ్ కంట్రోల్ , ప్రముఖుల బందోబస్తు, తదితర విధులు మరింత సమర్థవంతంగా ఎలా నిర్వహించవచ్చో దిశానిర్ధేశం చేశారు.సిబ్బంది సంక్షేమంలో భాగంగా సిబ్బంది ఆరోగ్యపరంగా మరియు సిబ్బంది యొక్క పిల్లలకు మంచి విద్యను ఇవ్వడం కొరకు కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదిశంల్ ఎస్పీ అడ్మిన్ తో పాటు జిల్లా సాయుధ బలగాల డిఎస్పి శ్రీనివాసులు గారు,రిజర్వు ఇన్స్పెక్టర్ బాబు , ఆర్.ఎస్.ఐ లు మనోహర్ ఉమామహేశ్వర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు

**వేమన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు .**






పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు ప్రజా కవి, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతి వేడుకలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుఘంధర్ బాబు ఆద్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వేమన చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ వేమన తన పద్యాల ద్వారా సమాజంలోని మూఢనమ్మకాలను పారద్రోలి, మానవతా విలువలను చాటిచెప్పారని కొనియాడారు.సామాన్యులకు అర్థం చేసుకునేవిధంగా సరళమైన భాషలో గంభీరమైన జీవిత సత్యాలను బోధించిన గొప్ప దార్శనికుడనీ, సమాజంలోని మూఢాచారాలను నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తగా వేమన ని గుర్తుచేశారు.వేమన అందించిన సందేశాలు నేటి సమాజానికి, ముఖ్యంగా యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్. యుగంధర్ బాబు తో పాటు సాయుధ బలగాల డిఎస్పి శ్రీనివాసులు , రిజర్వు ఇన్స్పెక్టర్ మంజునాథ్ , ఆర్ ఎస్ ఐ హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొని యోగి వేమన కి నివాళులర్పించారు.

# వసూళ్ల పై శ్రద్ధ వహించండి

**-డి ఎల్ డి ఓ అన్వరా బేగం**





-బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 19:

గ్రామపంచాయతీలలో ఇంటి పన్ను వసూళ్లపై కార్యదర్శులు శ్రద్ధ వహించాలని డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ అన్వరా బేగం కార్యదర్శులను ఆదేశించారు. సోమవారం ఆత్మకూరులో కొత్తపల్లి వెలుగోడు బండి ఆత్మకూరు మండలాలకు చెందిన కార్యదర్శులు డిప్యూటీ ఎంపీడీవోలతో డిఎల్డిఓ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పన్నుల వసూళ్లను జనవరి 30 నాటికి 50శాతం పూర్తి చేయాలని, మార్చి ఆఖరు నాటికి వంద శాతం ఇంటి పన్నులను వసూలు చేయాలని ఆదేశించారు. కొళాయి పన్నులు, లైసెన్సులు,వేలం పాటలు, సెల్ టవర్లకు సంబంధించిన రెన్యువల్ ఫీజులు త్వరితగతిన వసూలు చేయాలని సూచించారు. గత ఏడాది ఆగస్టు నెలలో పేజ్ టు క్రింద ప్రారంభమైన స్వామిత్వకు సంబంధించిన 9(2) నోటీసులను ప్రజలకు పంపిణీ చేయాలని డిఎల్డిఓ పేర్కొన్నారు. గ్రామ కంటంలో డాక్యుమెంట్లు లేనివారికి స్వామిత్ర సర్వే ద్వారా యాజమాన్య ధ్రువీకరణ పత్రాలు అందుతాయని కార్యదర్శులు ఈ విషయంలో అలసత్వం వహించరాదని పేర్కొన్నారు. గ్రామాలలో ఏ మేరకు ఎంతవరకు స్వామిత్వ నోటీసులు అందజేశారు అన్న విషయంపై సమీక్ష సమావేశంలో ఆమె చర్చించారు. అన్ని రకాల కు సంబంధించిన సర్వేలను పూర్తిచేసి రికార్డులను సర్వే ఏడి కార్యాలయంలో అందజేయాలని ఈ విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని డి ఎల్ డి ఓ అన్వరా బేగం కార్యదర్శులను హెచ్చరించారు.

# సులభ్ సంస్థ నుంచి నలుగురు తొలగింపు



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ నుంచి నలుగురు సోషల్ వాలంటీర్లను తొలగించినట్లు సంస్థ నిర్వాహకులు సంజీవ్ కుమార్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. సంస్థపై తప్పుడు ఆరోపణలతో ఫిర్యాదులు చేయడం, సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలకు పాల్పడటమే ఈ నిర్ణయానికి కారణమని ఆయన స్పష్టం చేశారు.సంస్థకు సంబంధం లేకపోయినా, వారు సులభ్ సంస్థ వాలంటీర్లమని చెప్పుకుంటూ పీజీఆర్ఎస్‌లో అసత్య ఫిర్యాదులు చేయడం ద్వారా అధికారులను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారుల సమక్షంలో జరిగిన విచారణలో ఫిర్యాదులు అవాస్తవమని తేలినట్లు తెలిపారు.ఆగస్టు 2025 నుంచి సంబంధిత వ్యక్తులు నెలకు పది వేల రూపాయల చొప్పున హానోరియం పొందినప్పటికీ, జనవరి 5న తప్పుడు ఫిర్యాదు చేయడం అనవసరమని సంస్థ పేర్కొంది. దీంతో ప్రజలకు అందిస్తున్న టాయిలెట్ నిర్వహణ సేవలకు అంతరాయం కలిగే పరిస్థితి ఏర్పడిందని వెల్లడించారు.ఈ నేపథ్యంలో సంస్థపై తప్పుడు ఫిర్యాదులు చేసిన నలుగురిని సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ నుంచి తొలగించినట్లు ప్రకటించారు. తొలగించబడిన వారు ఈశ్వరమ్మ, పి కాశియమ్మ, బి శుభమ్మ, ఏ నిర్మలమ్మగా తెలిపారు. జనవరి 15 నుంచి వీరికి ఎలాంటి హానోరియం చెల్లించే బాధ్యత సంస్థపై లేదని స్పష్టం చేశారు.నంద్యాల పట్టణ ప్రజల సౌకర్యార్థం టాయిలెట్ నిర్వహణ సేవలు యథావిధిగా కొనసాగుతాయని, సంస్థపై తప్పుడు ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంజీవ్ కుమార్ తెలిపారు.

# రూ.7 వేలు పెన్షన్ ఇవ్వాలి

పల్లె వెలుగు

కర్నూలు, నంద్యాల, విజయవాడ కలెక్టరేట్ల ఎదుట డప్పు కళాకారుల ధర్నా. తమకు ప్రతి నెలా ప్రభుత్వం ఇస్తోన్న రూ.4 వేల పెన్షన్‌ను రూ.7,000కు పెంచాలని కోరుతూ డప్పు కళాకారులు సోమవారం కర్నూలు, నంద్యాల, విజయవాడ కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేశారు. డప్పు దరువులతో నిరసన తెలుపుతూ హోరెత్తించారు. అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఎపి డప్పు కళాకారుల సంఘం (ఎపిడికెఎస్) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. విజయవాడ కలెక్టరేట్ వద్ద డప్పు కళాకారులు ధర్నా నిర్వహించారు. విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా విచ్చేసిన డప్పు కళాకారులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని నినాదాలు చేశారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
మంగళవారం 20-01-2026

# నంద్యాలలో మీడియా విలేకరిపై దౌర్జన్యం, బెదిరింపులు అమానుషం ఎస్ డి పి ఐ తీవ్ర ఖండన




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల జిల్లాలో ఒక మీడియా విలేకరిపై జరిగిన దౌర్జన్యం మరియు బెదిరింపుల ఘటనను సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్ డి పి ఐ) తీవ్రంగా ఖండిస్తోంది. ఈ సందర్భంగా ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాస్ హుస్సేన్ మాట్లాడుతూ జర్నలిస్టు ఇంటి దగ్గరకు వెళ్లి కేకలు వేస్తూ ఆయనను, ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేయడం అత్యంత అమానుషమైన, ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్య అని అన్నారు. మీ పార్టీకి గానీ, మీ అభిప్రాయాలకు గానీ వ్యతిరేకంగా ఒక జర్నలిస్టు మాట్లాడితే, చట్టపరంగా లీగల్ యాక్షన్ తీసుకునేందుకు పూర్తి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అలా చేయకుండా, అధికారం చేతుల్లో ఉందన్న నెపంతో భౌతికంగా దాడులు చేయడం స్పష్టమైన అధికార దుర్వినియోగమని విమర్శించారు. నంద్యాల ఎస్ డి పి ఐ అసెంబ్లీ అధ్యక్షులు ఫాజిల్ దేశాయ్ మాట్లాడుతూ, ఒక మీడియా స్వేచ్ఛను అణిచివేయడానికి చేసే ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదమని పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిడులకు లోనుకాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా గట్టిగా డిమాండ్ చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ జిల్లా అధ్యక్షులు మణిహారం హనీఫ్ , మరియు అసెంబ్లీ నాయకులు మజీద్ ఖాన్, మరియు మక్బూల్ హుస్సేన్, సులేమాన్ , కరీముల్లా, షేక్షావలి ,షరీఫ్,అక్తర్ హుస్సేన్ , పాల్గొన్నారు.

# కళా ప్రపూర్ణుడు పల్లోలి శేఖర్ బాబుకు ఘన సన్మానం



**కొలిమిగుండ్ల: (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ :-**

కొలిమిగుండ్ల మండలం కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన కవి, రచయిత, నాటక దర్శకుడు, నటుడు అయిన పల్లోలి శేఖర్ బాబుకు హైదరాబాదులో ఘన సన్మానం సినీ కవులు, కళాకారులు, నటులతో కలిసి మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవ సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వి డి రాజగోపాల్ ఆదివారం నిర్వహించారు. ఎర్ర సింధూరం యాడబాయ తల్లి సాంఘిక నాటకం కు మాటలతో పాటు టైటిల్ సాంగ్ రచించి దర్శకత్వం వహించి హైదరాబాదు చిక్కడపల్లి త్యాగరాయ గాన సభ మెయిన్ హాలులో జనవరి ఒకటవ తేదీ నూతన సంవత్సరం మరియు మహర్షి వాల్మీకి సాంస్కృతిక సంస్థ గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర భూగర్భ గనుల శాఖ రిటైర్డ్ డైరెక్టర్ డాక్టర్ వి డి రాజగోపాల్ ఆధ్వర్యంలో ఎర్ర సింధూరం ఏడబాయి తల్లి సాంఘిక సంచలనాత్మక నాటక ప్రదర్శన నిర్వహించారు. ఎర్ర సింధూరం యాడబాయే తల్లి సాంఘిక నాటకానికి మాటలు టైటిల్ సాంగ్ రచించి దర్శకత్వం వహించి రాయలసీమ, హైదరాబాదు జంట నగరాల కళాకారుల తో ప్రదర్శించారు. నాటకం ప్రేక్షకులను ఆరోజు విశేషంగా ఆకట్టుకుంది. దీంతో ఎర్ర సింధూరం ఏడవయ తల్లి సాంఘిక నాటకం విజయోత్సవసభ, నటుల అభినందన ,సంక్రాంతి పండుగ కవి సమ్మేళనం, నాటకంపై ప్రముఖులచే సమీక్ష కార్యక్రమం మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు వీడి రాజగోపాల్ నిర్వహించారు. సమీక్ష కార్యక్రమంలో కవి రచయిత నటుడు దర్శకుడు కొలిమిగుండ్లకు చెందిన పల్లోలి శేఖర్ బాబును వక్తలు ఘనంగా ప్రశంసించారు. నాటకములో మరిన్ని మెరుగులు దిద్దుకోవాలని సూచించారు. దర్శకులు పల్లోలి శేఖర్ బాబు తో పాటు సంగీతం సమకూర్చి, టైటిల్ సాంగ్ ఆలపించిన స్వర సామ్రాట్ డాక్టర్ శరత్ చంద్రను ఘనంగా ప్రశంసించారు, నాటకములో చెన్నమ్మ పాత్రధారిని అయిన సురభి ప్రియాంక నటనను కొనియాడారు. సన్మానించారు. రామ కృష్ణ చంద్ర మౌళి, కామేశ్వర రావు కందర్ప, నాటకం ను సమీక్షించారు. నటులు సాధనాల వెంకట స్వామి నాయుడు డాక్టర్ వేము వందనం, కూకట్ల పల్లె పోలయ్య, రవీంద్ర బాబు అరవా, జె. వి కుమార్ చేపూరి, కళా పత్రిక జర్నలిస్ట్ మహ్మద్ రఫీ, ఎం కె ఆశా లత, డాక్టర్ శాంతి శ్రీ, రామ లక్ష్మి, యధావిధిగా శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.

# పి జి ఆర్ ఎస్ కు సమస్యలు ఇదిగో






**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 19 :**

ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం సోమవారం బండి ఆత్మకూరు లో నిర్వహించిన పరిష్కార వేదికకు అనేకంగా ఫిర్యాదులు అందాయి. గ్రామంలో గత వారం రోజుల నుండి దోమల బెడద అధికంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని నివారించేందుకు వారంలో రెండుసార్లు ఫాగింగ్ చేయాలని ఫిర్యాదు అందింది సంత గేటు లో చికెన్ సెంటర్ దగ్గర ఉన్న డ్రైనేజీ బ్లాక్ అయిపోయిందని డ్రైనేజీలో పూడిక పనులు చేయించాలని వేదికలో ఫిర్యాదు చేశారు. హుస్సేన్ సావళి దర్గా వద్ద కంపచెట్లు పెరిగిపోయాయని ఈ మార్గం గుండా ఆర్టీసీ బస్సులు వెళుతూ ఉంటాయని, కంప చెట్లు బస్సుకు రాసుకొని పోతుండడంతో విద్యార్థులకు గాయాలయ్యే ప్రమాదం ఉందని వాటిని తొలగించే చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేశారు. గ్రామంలో మెయిన్ రోడ్డు లో నాలుగు లీకులు పడి నీరు వృధా అయిపోతుందని, వీరభద్ర స్వామి ఆలయం వద్ద కూడా లీకులు పడ్డాయని వాటిని రిపేర్ చేయించాలని పేర్కొన్నారు. మర్కస్ మసీదు వద్ద ఉన్న కల్వర్టు ఆరు నెలలుగాడ్యామేజ్ అయిందని దానికి మరమ్మతులు చేయించాలని పేర్కొన్నారు. రామాలయం వద్ద వీధి దీపాలు వెలగడం లేదని ఫిర్యాదు అందింది. బండి ఆత్మకూరు సమ్మర్ స్టోరేజీ సమీపంలో ఉన్న కట్టెల రస్తా అద్వానంగా తయారయింది. ఈ రాస్తాపై నీరు ఎక్కువగా ప్రవహిస్తూ ఉండటంతో రాస్తా కాస్త పంట కాలవలను తలపిస్తూ ఉంది. దీనివల్ల రైతులు తమ పొలాలకు ఎరువులు చల్లుకునేందుకు ఎరువుల బస్తాలు తీసుకొని పోవడంలో రైతులు నానా అవస్థ పడుతున్నారు. ఈ రస్తా గుండా వెళ్లేందుకు కూలీలతో పాటు పాదచారులు కూడా నడవలేని పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఈ రోడ్డును వెంటనే మరమ్మతులు చేయించాలని ఫిర్యాదులలో పేర్కొన్నారు. గ్రామంలో గత కొద్ది కాలం నుండి కుక్కల బెడద అధికమైపోయిందని, ఈ విషయంపై గతంలో రెండుసార్లు ప్రజా సమస్యల వేదికకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కుక్కల బెడదను నివారించడంలో మాకు సంబంధం లేదంటే మాకు సంబంధం లేదని అటు పంచాయతీ పశుసంవర్ధక శాఖ అధికారులు తప్పుకుంటున్నారని, దీనివల్ల ప్రజలు కుక్కకాటులకు గురై తంటాలు పడుతున్నారని వీటిని వెంటనే నివారించడంలో చర్యలు తీసుకోవాలని వేదికలో ఫిర్యాదు చేశారు.

# వేమన పద్యాలు నేర్చుకోవడం ద్వారా నైతిక విలువలు అలవడతాయి





**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

యోగి వేమన రచించిన పద్యాలు సమాజానికి నైతిక బోధనను అందించాయని, చిన్నతనం నుంచే వాటిని అధ్యయనం చేయడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో యోగి వేమన జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగి వేమన పద్యాలు సామాజిక సమానత్వం, మానవతా విలువలు, నిజాయితీ, కష్టపడి జీవించడం వంటి అంశాలను బలంగా ప్రతిపాదిస్తాయని తెలిపారు. మన సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వేమన పద్యాలు ఇప్పటికీ ప్రాధాన్యతను కోల్పోకుండా సమాజానికి మార్గనిర్దేశం చేస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా అధికారికంగా ఏడాది పొడవునా నిర్వహించాల్సిన జయంతి, వర్ధంతి వేడుకల జాబితాను ముందుగానే సిద్ధం చేసి జిల్లా అధికారులకు పంపడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సంబంధిత నెలలో జరిగే జయంతి, వర్ధంతి కార్యక్రమాలపై ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా సమయపాలనతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జనవరి 30న ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారానికి ఈ నెల 30వ తేదీన ప్రత్యేక సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో భాగంగా ఉద్యోగ సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా జనవరి 30వ తేదీన ఈ కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు సంబంధించి జిల్లా స్థాయిలో పరిష్కరించగల సమస్యలను అర్జీ స్వీకరించిన 15 రోజుల్లోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలను సంబంధిత ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులకు సంబంధించిన వార్షిక ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు, కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలు, మహిళా ఉద్యోగుల సమస్యలు తదితర అంశాలపై అర్జీలు స్వీకరించనున్నట్లు కలెక్టర్ వివరించారు. అలాగే ఉద్యోగులపై నమోదైన క్రమశిక్షణారాహిత్య కేసులు ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉండడం వల్ల పదోన్నతులు, ఇంక్రిమెంట్లు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతోందని, అటువంటి కేసులకు సంబంధించిన అర్జీలను కూడా ఈ కార్యక్రమంలో పరిశీలించి పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రత్యేక అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్‌తో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

# అనాథ విద్యార్థిని భవిష్యత్తుకు భరోసా







**విద్యా కుసుమానికి జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం.**
**ఉన్నత విద్యకు లక్ష రూపాయల చెక్కు అందజేత.**
**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

అన్ని వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

మట్టిమిద్దె కూలిపోవడం వల్ల అనాథగా మారిన విద్యార్థిని విద్యా కుసుమాన్ని అక్కున చేర్చుకొని, అమ్మాయి ఉన్నత విద్యకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అందజేశారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీల స్వీకరణ అనంతరం, మట్టిమిద్దె కూలిపోవడంతో కుటుంబాన్ని కోల్పోయిన విద్యార్థిని ఉన్నత విద్య (ఇంటర్మీడియట్) కోసం లక్ష రూపాయల విలువైన చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థినికి అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 25 వేల మంది మట్టిమిద్దెల్లో నివసిస్తున్నారని తెలిపారు. అకాల వర్షాల కారణంగా మట్టిమిద్దెలు కూలిపోయి ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో, ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా రెవెన్యూ యంత్రాంగం ద్వారా వారం రోజుల ముందుగానే మట్టిమిద్దె నివాసితులకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ అకాల వర్షాల తీవ్రత కారణంగా చాగలమర్రి మండలం చిన్నగొంగలి గ్రామానికి చెందిన ఒక కుటుంబం తీవ్ర విషాదాన్ని ఎదుర్కొందన్నారు. ఆ కుటుంబంలో తల్లిదండ్రులు, ముగ్గురు కుమార్తెలు నివసించేవారని, మట్టిమిద్దె కూలిపోవడంతో భార్యాభర్తలు మరియు ఇద్దరు కుమార్తెలు మృతి చెందారని తెలిపారు. కుటుంబానికి చెందిన తలపురెడ్డి గురులక్ష్మి ప్రసన్న అనే విద్యార్థిని ప్రొద్దుటూరు వసతి గృహంలో పదవ తరగతి చదువుతుండటంతో ప్రాణాలతో బయటపడిందన్నారు. సదరు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల నష్టపరిహారం మంజూరు చేయడంతో పాటు, ప్రాణాలతో బయటపడిన బాలిక భవిష్యత్తు దృష్ట్యా రూ.2 లక్షలను ఆమె అమ్మమ్మకు అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం విద్యార్థిని పదవ తరగతి పూర్తి చేసిన నేపథ్యంలో, ఆమె ఇంటర్మీడియట్ విద్య కొనసాగించేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 185 అర్జీలు స్వీకరణ.

**అర్జీదారులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలి.**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**





పల్లె వెలుగు నంద్యాల.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూసమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తూ, అర్జీదారులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి డీఆర్ఓను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్స్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్జీల నమోదు విధానం, అర్జీదారులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి కౌంటర్ వద్ద స్పష్టమైన బోర్డులు ఏర్పాటు చేయాలని, విభిన్న ప్రతిభావంతుల కోసం ఏర్పాటు చేసిన కౌంటర్ వద్ద అవసరమైన సదుపాయాలతో పాటు వీల్‌చైర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కలెక్టరేట్ ఆవరణలో పరిశుభ్రత కోసం డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసి చెత్తను వాటిలోనే వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే వివిధ కౌంటర్ల వద్ద సరైన లైటింగ్, ఫ్యాన్ సదుపాయాలు లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, సాయంత్రం లోపే విద్యుత్ సదుపాయాలు కల్పించాలని కలెక్టరేట్ ఏఓను ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 185 అర్జీలు స్వీకరించగా, అందులో అడంగల్ సవరణకు 43, చుక్కల భూముల క్రమబద్ధీకరణకు 19, అసైన్డ్ మరియు భూ ఆక్రమణకు 21, రెవెన్యూ కోర్టు విచారణలకు 26, సర్వే/రిసర్వే సమస్యలకు 43, దేవాదాయ మరియు వక్ఫ్ భూములకు సంబంధించి 33 దరఖాస్తులు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.

# పీజీఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలి

**రీ-ఓపెన్ అయిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**పీజీఆర్ఎస్ కు 138 మంది అర్జీదారులు.**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆమె నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై ప్రత్యేక దృష్టి సారించి, సమయపాలనతో పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా రీ-ఓపెన్ అయిన 250 దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి వెంటనే క్లియర్ చేయాలని సంబంధిత ఆర్డీవోలు, తహసీల్దారులను ఆదేశించారు. ఇంకా చూసుకోని దరఖాస్తులతో పాటు బియాండ్ ఎస్ఎల్ఏ లో ఉన్న 3017 దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలన్నారు. వీఐపీ గ్రీవెన్స్‌లను కూడా అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న సివిల్ సప్లై, ఏపీఎస్పీడీసీఎల్, ఫారెస్ట్, పంచాయతీ తదితర శాఖల్లో ఉన్న ఆడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే క్లియర్ చేయాలని సూచించారు.

**-పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

గడివేముల మండలం, బుజనూరు గ్రామానికి చెందిన పి. వెంకటరామిరెడ్డికి సర్వే నెం. 463లో 6.50 ఎకరాలు, సర్వే నెం. 50లో 2.50 ఎకరాల భూమి ఉన్నదని తెలిపారు. సదరు భూమిని జెఎస్‌డబ్ల్యూ సిమెంటు కంపెనీ వారు ఆక్రమించుకుని మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, ఇందుకు సంబంధించి ఎలాంటి పరిహారం లేదా నగదు చెల్లించకుండా తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొంటూ తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.పాములపాడు మండలం, వేంపెంట గ్రామానికి చెందిన బోయ రమణయ్య తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.దొర్నిపాడు మండలం, రామచంద్రాపురం గ్రామానికి చెందిన కె. వెంకయ్య తాను వైకల్యంతో బాధపడుతున్నానని పేర్కొంటూ, తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయగలరని అభ్యర్థిస్తూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు అందజేశారు.ఈ కార్యక్రమంలో మొత్తం138 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన అర్జీలన్నింటిని నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# పర్యాటక సమాచార లభ్యతతో నంద్యాల జిల్లాకు పర్యాటకుల రాక పెరుగుతుంది.

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

పర్యాటకులకు అవసరమైన సమాచారాన్ని సులభంగా అందుబాటులో ఉంచడం ద్వారా పర్యాటకుల సంతృప్తి పెరిగి, నంద్యాల జిల్లాకు వచ్చే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీల స్వీకరణ అనంతరం పర్యాటక సమాచార స్టిక్కర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ద్వారా అభివృద్ధి చేసిన బిల్వ స్వర్గం గుహలు, వాల్మీకి గుహలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు, విద్యార్థుల క్షేత్ర పర్యటనల్లో ఈ గుహలను చేర్చాలని, ఉపాధ్యాయుల ద్వారా ఫీల్డ్ విజిట్లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డీఈఓ ను ఆదేశించారు. ఈ చర్యలతో జిల్లాలో పర్యాటకుల సంఖ్య పెరిగి, జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జి డి డి పి) వృద్ధికి తోడ్పడుతుందని ఆమె పేర్కొన్నారు. పర్యాటక సమాచారాన్ని ప్రజలకు చేరవేసే దిశగా నంద్యాల జిల్లాలోని అన్ని గ్రామ సచివాలయాలలో పర్యాటక సమాచార స్టిక్కర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక పర్యాటకం, ఈకో టూరిజం, సహజ గుహలు వంటి విభిన్న ఆకర్షణలు కలగలిసిన నంద్యాల జిల్లా పర్యాటకులకు అనుకూలమైన జిల్లాగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తో పాటు, పర్యాటక అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ, టూరిజం అధికారి ఉమాదేవి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, బెలుం గుహల యూనిట్ మేనేజర్ కిషోర్, బిల్వ స్వర్గం యూనిట్ మేనేజర్ మధు మోహన్ రెడ్డి, వాల్మీకి గుహల యూనిట్ మేనేజర్ గిరి పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో మార్కెట్ ప్రసాద్ ప్రత్యేక దర్శనం

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



మాఘ మాసాన్ని పురస్కరించుకొని దక్షిణ కాశీగా, భూకైలాసంగా విరాజిల్లుతున్న జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయాన్ని ప్రముఖ సామాజిక సేవకుడు మార్కెట్ ప్రసాద్ భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. శైవక్షేత్రాలలో విశిష్టమైన శ్రీకాళహస్తి ఆలయానికి విచ్చేసిన మార్కెట్ ప్రసాద్ కు ఆలయ సూపరిండెంట్ ఆధ్వర్యంలో గౌరవపూర్వక ప్రత్యేక దర్శనం కల్పించారు.అనంతరం స్వామి వారి ప్రసాదాన్ని మార్కెట్ ప్రసాద్ కు అందజేశారు. ఆలయ వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య మార్కెట్ ప్రసాద్ కు ఆశీర్వచనం అందించి దీర్ఘాయుష్షు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మార్కెట్ ప్రసాద్ మాట్లాడుతూ మాఘ మాసంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనం చేయడం అత్యంత పుణ్యప్రదమని, ఈ క్షేత్రం భక్తుల ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు.ప్రతి భక్తుడికి సమానంగా దర్శన సౌకర్యాలు కల్పిస్తున్న ఆలయ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, పలువురు భక్తులు పాల్గొని స్వామి వారి అనుగ్రహాన్ని పొందారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
మంగళవారం 20-01-2026

## ప్రజా సమస్యలపై కలెక్టర్‌కు బిజెపి నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు వినతులు



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా బిజెపి జనతా వారధి కార్యక్రమం సందర్భంగా నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో మొత్తం 8 అర్జీలను కలెక్టర్‌కు అందజేశారు.కృష్ణాపురం గ్రామంలో గట్టిపాక విద్యుత్ ఘాతంతో ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో పాటు పశువులు మృతి చెందిన ఘటనపై బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని వినతిపత్రం ఇచ్చారు. యల్లూరు గ్రామంలో యూరియా కొరత తీవ్రంగా ఉండటంతో రైతులకు సరైన సమయంలో యూరియా అందించి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.పాణ్యం మండలం బోనాల లక్ష్మమ్మ భూమి ఐదు ఎకరాలు గ్రీన్ కో సంస్థకు ఇచ్చిన నేపథ్యంలో రావాల్సిన నష్ట పరిహారం ఇప్పించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వైఎస్సార్ నగర్ కాలనీలో సుంకుల పరమేశ్వరి దేవాలయ భూముల ఆక్రమణపై విచారణ జరిపి న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించారు.వికలాంగుల పెన్షన్ మంజూరు, యల్లూరు గ్రామంలో సంత నిర్వహణకు అవసరమైన సదుపాయాలు కల్పించి స్థలం కేటాయింపు, నంద్యాల కూరగాయల మార్కెట్‌లో గతంలో ఉన్న టంగుటూరు ప్రకాశం పంతులు విగ్రహాన్ని మళ్లీ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే యల్లూరు గ్రామంలో పలువురు రైతుల పొలాలు ఆన్లైన్‌లో నమోదు కాకపోవడంతో వాటిని వెంటనే ఆన్లైన్‌లో చేర్చాలని వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కశెట్టి చంద్రశేఖర్, జనతా భారతి జిల్లా కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షులు పసపుల రవీంద్రనాథ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరెడ్డి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీధర్, గోస్పాడు మండల అధ్యక్షులు మధుబాబు, జనతా వారధి కో కన్వీనర్ సుదర్శన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బీఎస్పీ పోరాటం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో.**



కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (గ్రీవెన్స్ డే) లో బహుజన్ సమాజ్ పార్టీ (దీస్రా) నాయకులు ప్రజల పక్షాన గళమెత్తారు. పెదకడుబూరు మండల పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.బీఎస్పీ కర్నూలు జిల్లా అధ్యక్షులు గుడిపే సామెలు, జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని అధికారులతో చర్చించారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలు, మౌలిక సదుపాయాల లేమి, మరియు స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వారు అధికారులకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ: పెదకడుబూరు మండలంలోని పలు సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజల విన్నపాలపై అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బీఎస్పీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్నూరులో రూ.42.50 కోట్లతో నూతన ఏటీసీ

### యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణకు దోహదం: మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి

**చెన్నూరు, జనవరి 19 పల్లె వెలుగు:**



చెన్నూరు పట్టణ కేంద్రంలో రూ.42.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)కు కార్మిక, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ నూతన ఏటీసీ పనులు త్వరలోనే పూర్తవుతాయని తెలిపారు. ఆధునిక సాంకేతిక వసతులతో రూపొందుతున్న ఈ కేంద్రం ద్వారా చెన్నూరు పరిసర ప్రాంతాల యువతీ యువకులకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందుబాటులోకి వస్తుందని చెప్పారు.

# శవాలపై రాజకీయమా

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శవ రాజకీయాలకు కేర్ అఫ్ అడ్రస్
### మాన్వి దేవేంద్రప్ప ఆంధ్రప్రదేశ్
### రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్.



**ఆదోని (పల్లె వెలుగు):**
ఈరోజు ఆదోని పట్టణం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాన్వి దేవేంద్రప్ప మాట్లాడుతూ ఫ్యాక్షన్ లేని పల్నాడు కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది.ప్రజలు బుద్ధి చెప్పినా, ఇంకా వైసీపీ నేతలకు సిగ్గు రాలేదు. గ్రామాల్లో జరిగిన వ్యక్తిగత ఘర్షణలకు కూడా రాజకీయ రంగు పూసి, ఎవరు చనిపోతారా లబ్ధి పొందుదామని వైసీపీ నేతలు ఎదురుచూస్తున్నారు. శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ వైఎస్సార్‌సీపీ నయా డ్రామా రాజకీయం అంటే ప్రజా సేవ అని కొందరు నమ్మితే,శవం కనిపిస్తే చాలు దాని మీద రాజకీయం చేయాలని తహ తహలాడటం వైఎస్సార్‌సీపీ కి వెన్నతో పెట్టిన విద్యగా కనిపిస్తోంది. పల్నాడు జిల్లా పిన్నెల్లి గ్రామంలో మందా సాల్మన్ మృతిని ఒక రాజకీయ హత్యగా చిత్రీకరించి,రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తున్న జగన్ రెడ్డి బృందం తీరు ఇప్పుడు సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది.సాల్మన్ బాధితుడా లేక బాధితుడనే ముసుగులో నేరగాడా వైసీపీ నేతలు సాల్మన్‌ను ఒక అమాయకుడిగా, పార్టీ కోసం ప్రాణత్యాగం చేసిన నేతగా కలరింగ్ ఇస్తున్నారు. సాల్మన్‌పై ఉన్నవి ఒకటి రెండు కాదు ఏకంగా 12 కేసులు అందులో సొంత సామాజిక వర్గానికి చెందిన మహిళపై రేప్ కేసు, 5 క్రిమినల్ కేసులు, 6 దొంగతనం కేసులు ఉన్నాయి.గత ప్రభుత్వ హయాంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కాసు మహేష్ రెడ్డిల అండతో సాల్మన్ సాగించిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. దళితుల భూములను కబ్జా చేయడం, కప్పం కట్టాలని వేధించడం వంటి చర్యలతో గ్రామాన్నే వణికించిన చరిత్ర ఇతనిది. సాల్మన్ ఆగడాలు తట్టుకోలేక 40 దళిత కుటుంబాలు ఊరు వదిలి వెళ్లిపోయాయంటే, అతను ఎంతటి 'నరరూప రాక్షసుడో' అర్థమవుతోంది. సాల్మన్ ఆస్పత్రిలో ప్రాణాలతో కొట్టు మిట్టాడుతున్నప్పుడు పట్టించుకోని కాసు మహేష్ రెడ్డి, అతను చనిపోయాడని తెలియగానే సీన్ లోకి రావడం వెనుక ఉన్న కుట్ర ఏంటి శవాన్ని అడ్డం పెట్టుకుని గ్రామంలో గొడవలు సృష్టించి, తద్వారా జగన్ మోహన్ రెడ్డిని రప్పించి ' సింపతీ' డ్రామా ఆడాలని వేసిన ప్లాన్ పోలీసులు అడ్డుకోవడంతో అట్టర్ ఫ్లాప్ అయింది. అధికారం కోల్పోయిన కక్షతో, క్రిమినల్ నేపథ్యం ఉన్న వ్యక్తుల మరణాలను కూడా రాజకీయ పెట్టుబడిగా మార్చుకోవాలని చూడటం నీచమైన చర్య. పల్నాడులో మళ్లీ ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రేరేపించి, ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలకు ప్రజలే మళ్లీ ఇంకా బాగా బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. చనిపోయిన వ్యక్తి చరిత్రను దాచిపెట్టి, రాజకీయ లబ్ధి కోసం ఆడే ఈ 'శవ రాజకీయాలు' ఏపీ రాజకీయ చరిత్రలో ఒక చీకటి అధ్యాయం అని అన్నారు.

## మాకిచ్చిన పట్టాలకు స్థలాలు, హద్దులు చూపించండి

### అంబేద్కర్ నగర్ పేద ప్రజలకు ఇచ్చిన ఇంటి పట్టాలకు స్థలాలు, హద్దులు చూపించాలి.
### తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం.

**ఆదోని (పల్లె వెలుగు):**
ఆదోని పట్టణంలో ఇంటి స్థలాల కొరకు అంబేద్కర్ నగర్ పేద ప్రజలు సుమారు 17 సంవత్సరాల క్రితం రూ 2100/- డీడీలను సుమారు 250 మంది కట్టిన వారందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని,ఇంటి పట్టాలు ఇచ్చిన వారందరికీ స్థలాలు చూపించి, హద్దులు చూపించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదోని తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా అనంతరం తహసిల్దార్ శేషఫని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ధర్నా కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఈరన్న, సిపిఎం పట్టణ కార్యదర్శి



లక్ష్మన్న నాయకులు శ్రీనివాసులు వీరు మాట్లాడుతూ 2100 రూపాయలు డీడీలు కట్టిన కొంతమందికి సర్వే నంబర్ 211, 212, ఏబిసి నందు ఈఎస్ఐ హాస్పిటల్ లేఔట్ నందు ప్రభుత్వం ఇంటి పట్టాలు 2022 సంవత్సరంలో ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. అయితే ఇంటి పట్టాలు ఇచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇంటి స్థలాలు చూపించి, హద్దులు చూపించలేకపోవడం సరైన పద్ధతి కాదని వారు తెలిపారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు సర్వే నిర్వహించి పట్టాలు



ఇచ్చిన వారందరికీ ఇంటి స్థలాలు చూపించి, హద్దులు చూపించాలని, వారు డిమాండ్ చేశార. కావున ఇంటి పట్టాలు ఇవ్వలేని వారందరికీ వెంటనే ఇంటి పట్టాలు ఇవ్వాలని వారు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ శేష ఫణి ప్రభుత్వమిచ్చిన ఇంటి పట్టాలకు స్థలాలు, హద్దులు చూపించి సమస్య వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ కాలనీ మహిళలు, ప్రజలు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 93 ఫిర్యాదులు



**-విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.**
**-జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**
నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 19-01-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 93 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఫిర్యాదుదారులతో ముఖాముఖిగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ఫిర్యాదులలో కొన్ని...** 1).2025 జూన్ నెలలో గిద్దలూరు గ్రామం చెందిన పొంకం.భూషణం అనే వ్యక్తి మా పొలానికి వెళ్లే రాస్తాను గుంత కొట్టి మూసివేశాడు. మేము రాస్తాలో వెళ్లి పొలం దున్ను కోవడానికి వెళ్ళు తుంటే అతని పలుకుబడి వినియోగించి మమ్ములను బెదిరిస్తు ఉన్నాడు.దీని వలన నా పొలం 5 ఎకరములు బీడు పెట్టుకోవలిసి వచ్చిందని కావున పొంకం నాగభూషణం పై చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చెయ్యండని కొలిమిగుండ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన మూల.వెంకటేశ్వరరెడ్డి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.2).నా భర్త చిన్న యోబు ప్రతిరోజు మద్యం తాగి వచ్చి నన్ను నా పిల్లలను ఇబ్బందులకు గురి చేస్తూ చిత్రహింసలు పెడుతున్నాడని నాకు న్యాయం చేయండని గోవింద పల్లె గ్రామానికి చెందిన




రామలక్ష్మ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.3).భూమి కొలతలకు ఆటంకం కలిగిస్తూ వారసత్వంగా మాకు రావలసిన బంగారం ,నగదు ఇవ్వకుండా అక్రమంగా అడ్డుకుంటున్న పెద్ద నారాయణరెడ్డి పై చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయండని ఈర్నపాడు గ్రామానికి చెందిన హరికుమార్ రెడ్డి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.4).హైదరాబాదులో ఉద్యోగం ఇప్పిస్తానని హైదరాబాదుకు చెందిన ఆర్. సంపత్ కుమార్ రెడ్డి నా వద్ద నుండి 6,60,000/-రూపాయలు డబ్బులు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా నమ్మించి మోసం చేశాడని నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణానికి చెందిన శ్రీధర్ రావు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

# దివ్యాంగులకు సేవా కార్యక్రమం





**లయన్స్ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ విరూపాక్ష రెడ్డి సౌజన్యంతో చక్రాల కుర్చీలు రెండు పంపిణీ.**

**దివ్యాంగుల సంక్షేమ సంఘం సేవలు ప్రశంసనీయం: లయన్స్ వైస్ గవర్నర్ విరూపాక్ష రెడ్డి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

సోమవారం నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ తరఫున లయన్స్ జిల్లా 316 జె వైస్ గవర్నర్ విరూపాక్ష రెడ్డి సౌజన్యంతో చక్రాల కుర్చీలు రెండు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యుడు, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమ సంఘం సేవా కార్యక్రమాలకు ప్రధానంగా లయన్స్ క్లబ్ సభ్యులు, నంద్యాల వైద్యులు,పట్టణ ప్రముఖులు సహకరిస్తున్నారని అన్నారు. గుత్తి పట్టణానికి చెందిన విరూపాక్ష రెడ్డి నంద్యాల దివ్యాంగుల సేవా కార్యక్రమాలకు సహకరించడం అభినందనీయం అన్నారు. విరూపాక్ష రెడ్డి మాట్లాడుతూ నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల లయన్స్ క్లబ్ దివ్యాంగులకు గత రెండు దశాబ్దాలకు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. తన సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామన్నారు. తాను జూలై నెలలో లయన్స్ జిల్లా గవర్నర్ బాధ్యతలు స్వీకరించాక పదివేల రూపాయల పైగా ఖరీదు చేసే గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ , నిరోధక వ్యాక్సిన్ పేద బాలికలకు ఉచితంగా అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ సహకారంతో కర్నూలు, నంద్యాల, కడప, నెల్లూరు, అనంతపురం, సత్యసాయి జిల్లాలలో ఉన్న లయన్స్ క్లబ్ ల ద్వారా అందజేసే కార్యక్రమం చేపట్టబోతున్నా మని చెప్పారు.ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా రెండవ వైస్ గవర్నర్ నెల్లూరు జిల్లా గూడూరు కు చెందిన ఆర్.వి. రావు మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ 55 సంవత్సరాలకు పైగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా ప్రథమ వైస్ గవర్నర్ విరూపాక్ష రెడ్డి, రెండవ వైస్ గవర్నర్ ఆర్.వి. రావు, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య,లయన్స్ రీజనల్ చైర్మన్ పీవీ సుధాకర్ రెడ్డి, జోన్ చైర్మన్ నిజాముద్దీన్, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, గుత్తి లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహబూబ్ బాషా, నంద్యాల లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు రవి ప్రకాష్, పోసిన సుబ్బారావు,రైల్వే వెంకటేశ్వర్లు,తోట శ్రీనివాస్, రామయ్య,వాసు తదితరులు పాల్గొన్నారు.

# 1,00,686 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేలా కృషి చేయాలి





**-జిల్లాలో అక్షరాస్యత శాతాన్ని పెంచేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలి.**

**-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

జిల్లాలో ఉన్న 1,00,686 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక రూపొందించి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఉల్లాస్ అక్షరాంధ్ర” కార్యక్రమంపై సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వయోజన విద్యా అధికారి చంద్రశేఖర్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిఈఓ జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పౌరుడిని అక్షరాస్యుడిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం “ఉల్లాస్ అక్షరాంధ్ర” కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. జిల్లాలో ప్రస్తుతం 69 శాతం అక్షరాస్యత కలిగి ఉందన్నారు. జిల్లాలో అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు 1,00,686 మందిని లక్ష్యంగా నిర్ధారించగా, అందులో 25,686 మంది పురుషులు, 75,000 మంది మహిళలను గుర్తించామని తెలిపారు. వీరికి శిక్షణ అందించేందుకు 10,667 మంది వాలంటీర్లు గౌరవ వేతనం లేకుండానే ముందుకు రావడం అభినందనీయమన్నారు. కమ్యూనిటీ హాల్స్, గ్రామ సచివాలయాలు, పాఠశాలల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కింద 25,686 మంది వేతనదారులు, డిఆర్డిఎ పరిధిలో 50,000 మంది మహిళలు, మెప్మా పరిధిలోని 25,000 మంది పొదుపు సంఘాల మహిళలను గుర్తించామని పేర్కొన్నారు. నిరక్షరాస్యులను విద్యావంతులుగా మార్చగలిగితే కుటుంబమంతా అక్షరాస్యంగా మారే అవకాశం ఉందన్నారు. శిక్షణ కోసం 8 పాఠాలు, 32 వర్క్‌షీట్లు, 5 మోడల్ పేపర్లు రూపొందించామని, ఆడియోవీడియో మాధ్యమాల ద్వారా 50 రోజుల పాటు ప్రతిరోజూ రెండు గంటల చొప్పున శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. డిఆర్డిఎ, మెప్మా అధికారులు ప్రత్యేకంగా పొదుపు సంఘాల మహిళలను అక్షరాస్యులుగా మార్చే దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముగింపుగా మార్చి 29వ తేదీన 50 మార్కులతో ఫైనల్ పరీక్ష నిర్వహించనున్నట్లు, ఉత్తమ ఫలితాలు సాధించేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “సమగ్ర కుటుంబ సర్వే”ను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రోజువారీ ప్రగతిశాతాన్ని పెంచి లక్ష్యాన్ని అధిగమించాలని తెలిపారు. ప్రస్తుతం బేతంచర్ల (అర్బన్, రూరల్), ఆళ్లగడ్డ (రూరల్) ప్రాంతాల్లో ప్రగతి తక్కువగా ఉందని, ఆయా ప్రాంతాల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి జన్ భాగీదారుల వివరాలను సక్రమంగా అప్లోడ్ చేయాలని సూచించారు. అలాగే స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ కార్యక్రమాలకు సంబంధించిన పెండింగ్ వివరాలను డిప్యూటీ ఎంపిడిఓలు, పంచాయతీ సెక్రటరీలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# రాజకీయాలకతీతంగా సంఘాన్ని బలోపేతం చేయాలి

**-జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం**

**విద్యా నిధికి రూ లక్షలు చెక్కు అందజేసిన మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**



సూర్యాపేట, జనవరి 19 పల్లె వెలుగు:

రెడ్డిలంతా ఐక్యంగా ఉండి రాజకీయాలకతీతంగా రెడ్డి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి లు అన్నారు. సోమవారం స్థానిక సీతారామ ఫంక్షన్హాల్లో ఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంతో పాటు క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సేవ చేసే గుణం రెడ్డిలదని అందుకే మనమంటే సమాజానికి ఈర్ష్య అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ‘జనతా వారధి‘ లక్ష్యం: బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ






పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రజల సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే లక్ష్యంగా బీజేపీ రాష్ట్ర కమిటీ చేపట్టిన ‘జనతా వారధి‘ కార్యక్రమాన్ని సోమవారం కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి నాయకులు వినతులను స్వీకరించారు.మూడు రోజుల్లో పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ:ఈ సందర్భంగా ప్రజల నుంచి అందిన వినతులను జిల్లా అధ్యక్షులు రామకృష్ణ స్వయంగా జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై కలెక్టర్‌తో సుదీర్ఘంగా చర్చించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్.. ప్రజా సమస్యలను పరిశీలించి మూడు రోజుల్లోగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ: “ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమ ఉద్దేశం. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నాం. కలెక్టర్ సానుకూలంగా స్పందించి గడువులోగా పరిష్కరిస్తామని చెప్పడం శుభపరిణామం.“పాల్గొన్న నాయకులు:ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, వివిధ విభాగాల నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బద్వేల్ రూరల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సంజీవరెడ్డి



బద్వేల్, జనవరి 19 (పల్లె వెలుగు)

బద్వేల్ రూరల్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సంజీవరెడ్డి బద్వేల్‌లో మర్యాదపూర్వక పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డిని, అలాగే మాజీ ఎమ్మెల్యే విజయమ్మను ఆయన కలిశారు.ఈ భేటీలో బద్వేల్ నియోజకవర్గంలోని శాంతి భద్రతల పరిస్థితి, ప్రజల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై పరస్పర అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే పోలీస్ వ్యవస్థ కోసం అందరి సహకారం అవసరమని ఎస్సై సంజీవరెడ్డి పేర్కొన్నారు.అదే విధంగా, ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషించాలని, శాంతియుత వాతావరణం కొనసాగేందుకు తమ వంతు సహకారం అందిస్తామని టీడీపీ నాయకులు హామీ ఇచ్చారు. ఈ మర్యాదపూర్వక భేటీ సానుకూల వాతావరణంలో జరిగింది.

## ఎస్సై జయప్ప ను కలిసిన ఆళ్లగడ్డ జేఏసీ నాయకులు

రుద్రవరం.పల్లె వెలుగు :



రుద్రవరం మండలం ఎస్సై జయప్ప ను సోమవారం పోలీస్ స్టేషన్ లో ఆళ్లగడ్డ జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష, జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షులు ఆమడాల రమణ, మాల మహానాడు జిల్లా ఇన్చార్జ్ చంద్రశేఖర్, నంద్యాల జిల్లా జనరల్ సెక్రటరీ చక్రవర్తి , మాల మహానాడు నాయకులు లక్ష్మయ్య, వెల్డర్ ఓబులేసు, ఆళ్లగడ్డ తాలూకా రజక సంఘం నాయకులు శ్రీనివాసులు తదితరులు ఎస్ఐ జయప్ప నుశాలువా పూలమాలతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
మంగళవారం 20-01-2026

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**పిజిఆర్‌యస్‌కి 24 అర్జీలు**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పీజీఆర్‌యస్‌కి 24 ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ జె.రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, సూపరింటెండెంట్ సుబ్బన్న, టిడ్కో అధికారి డాక్టర్ పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మూడు లక్షల ప్రభుత్వ నిధులు వృథా..!

**-తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిరుపయోగంగా మరుగుదొడ్లు**

**పోరుమామిళ్ల, జనవరి 19 ( పల్లె వెలుగు)**





స్థానిక మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు ప్రజలకు ఏమాత్రం ఉపయోగకరంగా లేకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్బిఎం) కింద సుమారు మూడు లక్షల రూపాయల నిధులతో ఏర్పాటైన ఈ మరుగుదొడ్లు అధికారుల నిర్లక్ష్యం కారణంగా నేడు నిరుపయోగంగా పడి వున్నాయి. ఈ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోనే పలు కీలక శాఖలకు సంబంధించి కార్యాలయాలు ఉండడం, రోజూ వందలాది మంది రైతులు, మహిళలు, వృద్ధులు, పేద ప్రజలు వివిధ అవసరాలరీత్యా రావడం జరుగుతూ ఉంటుంది, వారికి కనీస మౌలిక సదుపాయమైన మరుగుదొడ్డి కూడా అందుబాటులో లేకపోవడం దారుణమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా వైరింగ్, నీటి సరఫరా సరైన క్లీనింగ్ లేకపోవడం వంటి కారణాలతో మూసివేసిన పరిస్థితి నెలకొంది.ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ స్వచ్ఛతపై ప్రచారం చేస్తూ పాటు పడుతుంటే, అదే ప్రభుత్వ కార్యాలయాల్లోనే స్వచ్ఛ భారత్ లక్ష్యాలు కాగితాలకే పరిమితమవుతున్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిధులు మంజూరు చేసిన తరువాత పర్యవేక్షణ లేకపోవడం, నిర్వహణ బాధ్యతను పంచాయితీ అధికారులు పట్టించుకోకపోవడమే ఈ దుస్థితికి కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు.మరుగుదొడ్లు ఉన్నా వాడుకోలేని పరిస్థితి ఉండటం వల్ల ముఖ్యంగా పురుషులు ఎక్కడపడితే అక్కడ మూత్ర విసర్జన చేయడం వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాదు, ప్రజా ధనానికి ముప్పు వాటిల్లుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, వైరింగ్, నీటి సదుపాయం, శుభ్రత చర్యలు చేపట్టి ఈ మరుగుదొడ్లను ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని కోరుతున్నారు.స్వచ్ఛ భారత్ మిషన్ నినాదం బోర్డులకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో కనిపించేలాగ అధికారులు ముందుకు పోవాలని కోరుతున్నారు.

# ప్రజా ఫిర్యాదులపై త్వరితగతిన విచారణ జరిపి న్యాయం చేయాలి





**డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**గ్రీవెన్స్ డేలో 93 ఫిర్యాదుల స్వీకరణ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ డే) ద్వారా అందిన వినతులపై పోలీసులు త్వరితగతిన స్పందించి, బాధితులకు చట్టపరంగా న్యాయం చేయాలని డిఐజి, జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి ఆయన స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా మొత్తం 93 ఫిర్యాదులు అందగా, వాటిలో ప్రధానంగా ఉద్యోగాల పేరుతో మోసాలు, భూ తగాదాలు మరియు కుటుంబ కలహాలకు సంబంధించినవి ఉన్నాయి.ప్రధాన ఫిర్యాదుల వివరాలు:ఉద్యోగాల పేరుతో భారీ మోసం: ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి కల్లూరు మండలానికి చెందిన ప్రవీణ్ కుమార్ వద్ద రూ. 40 లక్షలు వసూలు చేసి మోసం చేసినట్లు బాధితుడు ఫిర్యాదు చేశారు. అలాగే, ఐటి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పేరుతో ఒకరికి రూ. 4.22 లక్షలు, బ్యూటీషియన్ ఉద్యోగం పేరుతో మరొకరికి రూ. 2 లక్షలు టోకరా వేసిన ఘటనలపై బాధితులు ఎస్పీకి మొరపెట్టుకున్నారు.బంగారం తాకట్టు వివాదం: తాకట్టు పెట్టిన 9 తులాల బంగారాన్ని తిరిగి ఇవ్వకుండా ఓ మహిళా ఉద్యోగిని వేధిస్తోందని కర్నూలుకు చెందిన అరుణ ఫిర్యాదు చేశారు.వేధింపులు: పొలం పనులకు వెళ్తున్న సమయంలో కొందరు వ్యక్తులు అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని కోడుమూరు మండలానికి చెందిన మహిళ ఫిర్యాదు చేయగా, ప్రేమ వివాహం చేసుకున్న భర్త తనను వదిలి వెళ్ళిపోయాడని మరో బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఫిర్యాదులన్నింటిపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే పరిష్కరించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బాధితులకు న్యాయం చేసే విషయంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్, రామకృష్ణ, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఏకీకృత కుటుంబ సర్వేకు సహకరించండి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



నగరంలోని ప్రతి కుటుంబ వివరాలు ప్రభుత్వ రికార్డుల్లో ఖచ్చితంగా నమోదు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏకీకృత కుటుంబ సర్వేను చేపట్టిందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వే డిసెంబర్ నెల చివరి వారం నుంచి ప్రారంభమై నగర వ్యాప్తంగా ఇంటింటా నిర్వహించబడుతోందన్నారు.ప్రతి కుటుంబం ప్రస్తుత పరిస్థితిని నమోదు చేసి రికార్డులను నవీకరించడమే సర్వే ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. భవిష్యత్తులో అర్హులైన కుటుంబాలు, వ్యక్తులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేందుకు ఈ సర్వే కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.సచివాలయ సిబ్బంది ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ద్వారా ఇంటి వద్దకే వచ్చి కుటుంబ వివరాలను సేకరిస్తారని, దీనివల్ల సమాచారం లోపాలు లేకుండా పారదర్శకంగా నమోదు అవుతుందని తెలిపారు. కావున సర్వే సిబ్బంది వచ్చినప్పుడు ప్రజలు అవసరమైన సరైన వివరాలు అందించి పూర్తి స్థాయిలో సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# కడప ఇస్తేమా ఏర్పాట్ల కోసం రూ. 1.25 కోట్లు విడుదల

**-సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**-వాహనాలకు రాష్ట్ర ప్రవేశ పన్ను మినహాయించాలని రవాణా మంత్రికి వినతి**

**అమరావతి. జనవరి 19 (పల్లె వెలుగు):**



జనవరి 19:కడపలో మూడు రోజులపాటు జరగనున్న ఇస్తేమా నిర్వహణ ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1.25 కోట్లు విడుదల చేసింది. కొప్పర్తి పారిశ్రామిక వాడ సమీపంలో ఈనెల 23,24,25 వ తేదీలలో జాతీయస్థాయి తబ్లిగి జమాతే ఇస్తేమా నిర్వహిస్తున్నారు.జాతీయస్థాయిలో జరిగే ఇస్తేమాకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున ముస్లింలు హాజరు కానున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహణ ఏర్పాట్లపై మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపట్టడం జరిగింది.రవాణా సౌకర్యం, వసతి, పారిశుద్ధ్య ఏర్పాట్ల కోసం చర్యలు తీసుకోవడంలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయించినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.రాష్ట్ర హజ్ కమిటీ ద్వారా ప్రభుత్వం విడుదల చేసిన రూ. 1.25 కోట్లు మొత్తాన్ని కడప కలెక్టర్ బ్యాంక్ అకౌంట్ కు జమ చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటన లో వెల్లడించారు.జాతీయ స్థాయి ఇస్తేమాకు నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇస్తేమా జయప్రదం చేయాలని రాష్ట్ర, దేశ సౌభాగ్యం కోసం, విశ్వ శాంతి కోసం ఇస్తేమాలో ప్రార్థించాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు.వాహనాలకు రాష్ట్ర ప్రవేశ పన్ను మినహాయింపుకు వినతి.జాతీయస్థాయి తబ్లిగి జమాతే ఇస్తేమా కు వివిధ రాష్ట్రాల నుండి ఇస్లామీ భక్తులు తరలివస్తున్న వాహనాలకు రాష్ట్ర ప్రవేశ పన్ను మినహాయించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి ప్రసాద్ రెడ్డికి మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవారం లేఖ ద్వారా కోరారు. కడప పారిశ్రామిక వాడ ప్రాంగణంలో ఈ నెల 23, 24,25 తేదీలలో జరగనున్న జాతీయస్థాయి తబ్లిగి జమాతే ఇస్తేమా కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తో పాటు వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 5 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులు తమ రవాణా ఏర్పాట్ల కోసం ఏర్పాటు చేసుకున్న బస్సులు, ట్రక్కులు, కార్లు తదితర వాహనాలన్నింటికీ రాష్ట్ర ప్రవేశ పన్ను మినహాయించాలని కోరారు.ఈ నెల 20 వ తేది నుండి 27 వ తేది వరకు కడపకు రాకపోకల ప్రయాణంలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని చెక్ పోస్ట్‌లలో రాష్ట్ర ప్రవేశ పన్ను నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు.అలాగే భక్తులకు రవాణా మార్గంలో ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సాఫీగా ప్రయాణం జరిగేలా చూడాలని రవాణా మంత్రి మండిపల్లి ప్రసాద్ రెడ్డి దృష్టికి మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తీసుకువెళ్లారు.

# రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించిన గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

**కేసముద్రం, జనవరి 19(పల్లె వెలుగు):**



జనవరి 18న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలలో కేసముద్రం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు బంగారం, వెండి పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కె.హర్షిత, పిఈటి ఎ.విజయ నిర్మలలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 10 విభాగంలో నిర్వహించిన 400 మీటర్ల పరుగు పందెంలో పాఠశాలకు చెందిన కిరణ్మయి బంగారు పతకం, లాంగ్ జంప్ లో హన్సిక వెండి పతకం సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499


# మైనారిటీల బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్ష

-ప్రభుత్వ ప్రాధాన్యత కు అనుగుణంగా రూపొందించాలని మంత్రి ఫరూక్ ఆదేశం



**అమరావతి. జనవరి 19 (పల్లె వెలుగు ):**
రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి 2026-2027 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రతిపాదనలపై రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్షించారు. సోమవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ లో మైనారిటీ సంక్షేమ శాఖ పేషి కార్యాలయంలో సమీక్ష జరిగింది. మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, మైనారిటీ సంక్షేమ శాఖ వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి ఫరూక్ సుదీర్ఘంగా చర్చించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల కార్యాచరణను రూపొందించాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి ఇస్తున్న అత్యధిక ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన చేయాలని మంత్రి సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి ఆరా తీశారు. వివిధ భవనాల నిర్మాణ పనుల పూర్తికి నిధుల వినియోగం, ప్రధాన మంత్రి విరాసత్ క సంవర్ధన్ ( పీఎం వికాస్ ), ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం ( పీఎంజేవీకే ), జాతీయ మైనారిటీల అభివృద్ధి ఆర్థిక సంస్థ ( ఎన్ ఎం డి ఎఫ్ సి ) పథకాల ద్వారా రాష్ట్రానికి వచ్చే నిధుల వినియోగం, హజ్ -2026 యాత్రకు తీసుకొనే చర్యల ప్రణాళిక,వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, పురోభివృద్ధికి చర్యలు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల పంపిణీ, తదితర అంశాలపై మైనారిటీ సంక్షేమ శాఖ విభాగాలు ఏ విధంగా ముందుకు సాగుతున్నాయన్న విషయాలపై మంత్రి ఫరూక్ ఆయా విభాగాల ఉన్నతాధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి మరియు వక్ఫ్ బోర్డు సీఈవో యాకుబ్ భాష, క్రిస్టియన్ కార్పొరేషన్ ఎండి ఏ.శేఖర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, మైనారిటీ కమిషన్ కార్యదర్శి నిజాముద్దీన్, కమీషనర్ కార్యాలయ డీడీ సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్.సి.ఐ ఉద్యోగులతో సమావేశమైన ఎంపీ బస్తిపాటి నాగరాజు






**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
భారత ఆహార సంస్థ డివిజనల్ కార్యాలయం కర్నూలు లోనే ఉంటుందని ఎక్కడికి తరలిపోదని ఎంపీ, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు బస్తిపాటి నాగరాజు స్పష్టం చేశారు...నగరంలోని ఎఫ్. సి.ఐ కార్యాలయంలో ఆ సంస్థ ఉద్యోగులతో ఆయన సమావేశమయ్యారు... ఈ సందర్భంగా ఉద్యోగులు పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకురాగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు...అనంతరం ఎంపీ నాగరాజు మాట్లాడుతూ కర్నూలు లో ఉండే ఎఫ్.సి.ఐ డివిజనల్ కార్యాలయాన్ని వివిధ కారణాలు చూపి అనంతపురం కి తరలించే ప్రయత్నం చేసారని , అయితే డివిజనల్ కార్యాలయం కర్నూలు లోనే ఉండాలని ఇటీవల చెన్నై లో జరిగిన వినియోగదారుల వ్యవహారాలు, ఆహరం మరియు ప్రజా పంపిణీ పార్లమెంటరీ స్థాండింగ్ కమిటీ సమావేశంలో కోరానని, అందుకు గాను కర్నూలు లోనే కార్యాలయం ఉండేలా కమిటీ తీర్మానించిందన్నారు.. ఇక కార్యాలయానికి సొంత భవనం ఏర్పాటుకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు... ఈ కార్యక్రమంలో ఎఫ్.సి.ఐ డివిజనల్ మేనేజర్ అవతార్ సింగ్, మేనేజర్లు మధు బాబు, సత్య రాజు , వేదమిత్ర, మీనాక్షి మరియు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదు ఆకస్మికంగా తనిఖీ వ్యవసాయ అధికారి సుమతి



**రుద్రవరం.పల్లె వెలుగు :**
రుద్రవరం రెవెన్యూ పరిధిలో ఈపంట నమోదు కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుమతి మాట్లాడుతూ రుద్రవరం మండలంలో రబి పంటకాలానికి సంబంధించి ఇప్పటివరకు 26,500 ఎకరాలలో వివిధ పంటలు సాగు చేయడం జరిగిందని ఇప్పటివరకు 3500 ఎకరాలు మాత్రమే పంట నమోదు చేశారని కావున రైతులు త్వరపడి ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. రుద్రవరం మండలంలోని 14 రైతు సేవ కేంద్రాలలోని ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు అంతేకాకుండా ఆండ్రాయిడ్ ఫోన్ కలిగిన రైతులు రైతు సేవ కేంద్రాల సిబ్బందిని కలిసి ఏ పి ఏ ఐ ఎం ఎస్ అనే యాప్ ను డౌన్లోడ్ చేసుకుని సెల్ ఫోన్ ద్వారానే ఈ పంట నమోదు మార్కెట్ వివరాలు వాతావరణ సూచనలు తదితర వివరాలు రైతులే స్వయంగా చూసుకోవచ్చు అని తెలిపారు. అదేవిధంగా రుద్రవరం మండలంలో 11074 మంది రైతులు పీఎం కిసాన్ లబ్ధిదారులు ఉన్నారు ఇందులో ఇప్పటివరకు 8536 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు 2538 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోలేదు మీరు కూడా రైతు సేవ కేంద్రం సిబ్బందిని కలిసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రాబోయే రోజులలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ వంటి పథకాలు పొందాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజు,ఫహీమ తబస్సుమ్. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు వాసవి, భవాని పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రభావిత రైతులకు న్యాయం చేయాలి

కర్నూలు జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే కాటసాని వినతి

స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
ఓర్వకల్లు మండలంలోని పరిశ్రమల ఏర్పాటు వల్ల నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించి, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమంలో ఆయన ఓర్వకల్లు మండల నాయకులు, రైతులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ:బ్రాహ్మణ పల్లె, తిప్పాయపల్లె మరియు శకునాల గ్రామాల పరిధిలో ఉన్న ఓర్వకల్లు రిలయన్స్ – బేవరేజెస్ (క్యాంప కోలా) కంపెనీ కోసం భూములు ఇచ్చిన రైతులకు ఇంకా పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు కోల్పోయిన రైతుల కుటుంబాల్లోని నిరుద్యోగ యువకులకు ఇండస్ట్రియల్ నిబంధనల ప్రకారం కంపెనీలోనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.ప్రధాన డిమాండ్లు: నోటీసులు లేకుండా రోడ్ల నిర్మాణం: కాల్వ మరియు హుసేనాపురం గ్రామాల్లో ప్రజలకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో ముందస్తు నోటీసులు ఇవ్వకుండా రోడ్లు వేయడం సరికాదని, బాధితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లి రైతులకు దారి సౌకర్యం: పొలాలకు వెళ్లే దారి విషయంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించి, శాశ్వత దారిని ఏర్పాటు చేయాలని కోరారు.స్థానికులకు ప్రాధాన్యత ఇచ్చి ఉపాధి కల్పించకపోతే బాధితుల పక్షాన పోరాటం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల మరియు గ్రామ నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫైల్స్‌తో జాగ్రత్త.. క్లిక్ చేస్తే మీ ఫోన్ హ్యాక్!

అప్రమత్తంగా ఉండాలని డిఐజి, జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరిక

ఫోన్ హ్యాక్ అయితే వెంటనే 'ఫ్లైట్ మోడ్'లో పెట్టండి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు కొత్త పుంతలు తొక్కుతున్నారని, ముఖ్యంగా ూాఖ ఫైల్స్ లింకుల ద్వారా ఫోన్లను హ్యాక్ చేస్తూ అమాయకులను నిలువునా ముంచుతున్నారని డిఐజి, జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రజలు సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలని కోరారు.మోసం చేసే విధానం సైబర్ నేరగాళ్లు వాట్సాప్, ఫేస్‌బుక్ లేదా ఎస్సెమ్మెస్ ద్వారా ఆకర్షణీయమైన లింకులను పంపుతారని ఎస్పీ వివరించారు. "డెలివరీ బాయ్", "ఎస్‌బీఐ రివార్డ్స్", "పీఎం కిసాన్ అప్‌డేట్", "ఈ-చలాన్" లేదా "ఉచిత గిఫ్ట్" వంటి పేర్లతో పంపే ఈ లింకులను క్లిక్ చేయగానే ూాఖ (ూాఅతీశీఱస ూాజూజూశ్రీఱఛ్ఱశీఅ ూఱఎఝ్రవ) ఫైల్ ఫోన్‌లో ఇన్‌స్టాల్ అవుతుంది. దీని ద్వారా నేరగాళ్లు మీ ఫోన్‌లోని ఓటీపీలు, బ్యాంక్ వివరాలు, ఫోటోలు, కెమెరా మరియు మైక్ యాక్సెస్‌ను తమ అధీనంలోకి తెచ్చుకుని ఆర్థిక నష్టానికి గురి చేయడమే కాకుండా బ్లాక్‌మెయిలింగ్‌కు కూడా పాల్పడతారని తెలిపారు.ఎస్పీ గారి ముఖ్య సూచనలు:ఫ్లైట్ మోడ్: మీ ఫోన్ హ్యాక్ అయినట్లు అనుమానం వస్తే, వెంటనే ఫోన్‌ను 'ఫ్లైట్ మోడ్'లో ఉంచండి. దీనివల్ల హ్యాకర్లకు ఇంటర్నెట్ కనెక్షన్ కట్ అయ్యి, డేటా దొంగతనం ఆగిపోతుంది.గుర్తుతెలియని లింకులు: వాట్సాప్ లేదా సోషల్ మీడియాలో వచ్చే అనవసరమైన లింకులను, డాక్యుమెంట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దు.యాప్ పర్మిషన్స్: ఫోన్‌లో ఏదైనా యాప్ ఇన్‌స్టాల్ చేసేటప్పుడు అది అడిగే అనుమతులను (ూవతీఎఱంంఱశీం) జాగ్రత్తగా గమనించండి.రిసెట్: అనుమానాస్పద యాప్‌లు ఉంటే వెంటనే తొలగించి, అవసరమైతే ఫోన్‌ను ఫ్యాక్టరీ రిసెట్ చేయండి.బాధితులు ఏం చేయాలి? సైబర్ మోసానికి గురైన వారు తక్షణమే 1930 జాతీయ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని లేదా ష్ష్ష.ష్ఎవతీషతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. అలాగే సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా సైబర్ ల్యాబ్ పోలీసులను సంప్రదించి రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వాలని కోరారు. "అప్రమత్తతే సైబర్ నేరాలకు మొదటి విరుగుడు" అని ఆయన జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అరుంధతి నగర్‌లో నలుగురు నిందితుల అరెస్ట్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
నగరంలోని అరుంధతి నగర్ సమీపంలో వివిధ కేసులతో సంబంధం ఉన్న నలుగురు నిందితులను కర్నూలు ×××-టౌన్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి..నిందితుల వివరాలు: పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో సాయి చరణ్ (ూ1), మాదిగ చరణ్ (2), శాంసన్ (3), మరియు శివకుమార్ (4) ఉన్నారు. కేసు నేపథ్యం: పడాల సునీల్ బాబు (47) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు-టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 05/2026 కింద, బిఎన్ఎస్ (దీచీూ) సెక్షన్ 118(2) 3(5) ప్రకారం కేసు నమోదైంది. జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు, కర్నూలు డీఎస్పీ సూచనలతో -టౌన్ సీఐ పి. శేషయ్య ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. అరెస్ట్ మరియు కోర్టుకు తరలింపు: సోమవారం (19.01.2026) అరుంధతి నగర్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ నలుగురు నిందితులు పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, అనంతరం కర్నూలు జేఖీజవీ (జు) కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో సంబంధం ఉన్న మిగిలిన నిందితుల కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నట్లు సీఐ శేషయ్య తెలిపారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
మంగళవారం 20-01-2026


# పన్ను చెల్లింపు బాధ్యతగా భావించండి'









**-నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ**

**-12 మంది మొండి బకాయిదారుల ఆస్తులు సీజ్**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు నగరపాలక సంస్థకు పన్ను చెల్లించడం భారంగా కాకుండా బాధ్యతగా భావించాలని అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ మొండి బకాయిదారులకు సూచించారు. సోమవారం నగర వ్యాప్తంగా ఆస్తి పన్ను వసూళ్లను ముమ్మరం చేశారు. 12 మంది మొండి బకాయిదారుల ఆస్తులను సీజ్ చేశారు.స్టేడియం రోడ్డులో ఉన్న కర్నూలు క్లబ్‌కు సంబంధించి రూ.7.25 లక్షల బకాయిలు ఉండటంతో ఆ వాణిజ్య సముదాయాన్ని సీజ్ చేశారు. బకాయిలు చెల్లించిన అనంతరం తిరిగి తాళాలు అప్పగించారు. గాంధీనగర్ బిషప్ చర్చి వెనుక నివాసం ఉంటున్న వి.ప్రభుదాస్ అనే బకాయిదారుడు రూ.2.12 లక్షల ఆస్తి పన్నును ఎనిమిదేళ్లుగా చెల్లించకపోవడంతో ట్యాప్ కనెక్షన్ తొలగించారు. వెంకటరమణ కాలనీలోని ఓ వాణిజ్య సముదాయాన్ని సీజ్ చేయడానికి వెళ్లగా, సంబంధిత నిర్వాహకులు వెంటనే రూ.4 లక్షలు చెల్లించారు. మిగిలిన బకాయిలను త్వరలో చెల్లిస్తామని వ్రాతపూర్వక హామీ ఇచ్చారు. బస్టాండ్ పరిసరాల్లో మూడు దుకాణాలు, చెక్‌పోస్ట్ సమీపంలో ఒక దుకాణం, బిర్లా కాంపౌండ్‌లో మరో దుకాణాన్ని అధికారులు సీజ్ చేశారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ కాలువల నిర్మాణం, పార్కుల నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు వంటి నగరపాలక సేవలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందించాలంటే వంద శాతం బకాయిలు సకాలంలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. కొందరు పన్నులు చెల్లించకుండా ఇతరులు చెల్లించిన పన్నులతో నగరపాలక సేవలు పొందాలనుకోవడం సమంజసం కాదన్నారు. ప్రతి పౌరుడు పన్ను చెల్లింపును బాధ్యతగా భావించినప్పుడే నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మొండి బకాయిల వసూళ్ల కోసం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రతిరోజూ కొనసాగిస్తామని, అగ్ర మొండి బకాయిదారుల ఆస్తులను జప్తు చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఆర్వోలు జునైద్, వాజీద్, స్వర్ణలత, ఆర్‌ఐలు భార్గవ్, తిప్పన్న, శ్రీకాంత్, ఏఆర్‌ఐలు, అడ్మిన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు సమయపాలన పాటించండి

**-తాసిల్దార్ శ్రీనివాసులు**







నంద్యాల బ్యూరో. జనవరి 19(పల్లె వెలుగు):

నంద్యాల పట్టణంలో రేషన్ డీలర్లు సమయపాలన పాటించి 100% పంపిణీ చేయాలని నంద్యాల అర్బన్ తాసిల్దార్ శ్రీనివాసులు సోమవారం నంద్యాల రెవెన్యూ నిశాంతి భవన్ లో తెలిపారు. సోమవారం సాయంకాలం నంద్యాల పట్టణంలోని తాలూకా ఆఫీస్ వద్ద ఉన్న రెవెన్యూ నిశాంతి భవన్ లో రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ రేషన్ డీలర్లు సమయపాలన పాటించి 100% రేషన్ పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్క రేషన్ డీలర్ కార్డు దారుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. రేషన్ షాప్ ముందు స్టాక్ వివరాలు సంబంధించిన బోర్డులను ప్రతి ఒక్కరు ఏర్పాటు చేయాలన్నారు. ఆథరైజేషన్ లైసెన్సులు ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని అన్నారు. ఆర్థరైజేషన్లు ఉన్న డోర్ నెంబర్లలోని రేషన్ షాపులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కార్డు దారులకు సరైన తూకాలు వేసి సరుకులను అందించాలన్నారు.డిప్యూటీ తాసిల్దార్ రామ సంజీవరావు స , సిఎస్డిటీ సూర్య శేఖర్ రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ యూనిస్ , నంద్యాల జిల్లా అధ్యక్షులు

బ్రహ్మం, నంద్యాల టౌన్ కార్యదర్శి అప్సర్ భాష రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్, ప్రతినిధి/ శ్రీనివాస్ జనవరి 19(పల్లె వెలుగు):

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై ముందస్తు సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో సమీక్ష.జాతీయ భావం ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించాలని సూచన.జాతీయ పతాకావిష్కరణ, పోలీస్ గౌరవ వందనం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో.సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యత విద్యాశాఖకు.వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశాలు.ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలి.విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు.ప్రొటోకాల్ ప్రకారం ఆహ్వాన పత్రికలు ముద్రించి అతిథులకు పంపిణీ.త్రాగునీరు, శానిటేషన్ ఏర్పాట్లపై మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు.ప్రభుత్వ పథకాలపై శాఖల శకటాలు ఏర్పాటు చేయాలని సూచన.ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు.అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసిన వారికే అవార్డులు ఎలాంటి లోపాలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం సమావేశంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్లు పాల్గొన్నారు.కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు, సిబ్బంది హాజరు కావడం జరిగింది.



## ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నేర్పటి శ్రీనివాస్ అలాగే నేర్పటి అజయ్ కుటుంబాలను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

అంబాల చంద్రమౌళి మాదిగ
ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి
బొచ్చు తిరుపతి మాదిగ
మీాఖీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జనవరి 19

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన నేర్పటి శ్రీనివాస్ గారి నానమ్మ మరియు నేర్పటి అజయ్ తండ్రి అనారోగ్యంతో మృతి చందాగా.. మృతుల ఇంటికి వెళ్లి. మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఏ ఆపద వచ్చిన ఆదుకుంటానని అంబాల చంద్రమౌళి మాదిగ అలాగే తిరుపతి మాదిగలు ధైర్యం చెప్పి మృతిచెందిన నేర్పటి పోషమ్మ మరియు నేర్పటి లింగమ్మ పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, వారికి స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గాజుల బిక్షపతి మాదిగ పాత ఇస్సిపేట ఉప్ప సర్పంచ్ నేర్పటి శ్రీనివాస్ వార్డు సభ్యులు జన్నె కమలాకర్ జన్నె క్రాంతి బొచ్చు అశోక్ నిమ్మల భద్రయ్య మాదిగ అంతడుపుల సారంగపాణి మాదిగ, జీడి సంపత్ మాదిగ, రామచంద్రం మాదిగ , రెంటల రాజ్ కుమార్ మాదిగ కల్లేపల్లి సాంబయ్య మాదిగ మంద తిరుపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మల్లలమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందజేసిన టీడీపీ సీనియర్ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

బండిఆత్మకూరు మండలం సంతజూటూరు గ్రామం నందు నూతనంగా నిర్మిస్తున్న మల్లలమ్మ గుడి నిర్మాణానికి నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జి, బండి ఆత్మకూరు మండలం యూనిట్ ఇంఛార్జి తాటికొండ బుగ్గరాముడు 5వేలు రూపాయలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా తాటికొండ బుగ్గరాముడు మాట్లాడుతూ సంతజూటూరు గ్రామంలో మల్లలమ్మ గుడి నిర్మాణం చేయడం సంతోషంగా ఉంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా గ్రామంలో నిర్మాణంలో ఉన్న మల్లలమ్మ గుడికి విరాళం అందజేసిన తాటికొండ బుగ్గరాముడు కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు వడ్డే నాగేంద్ర, తాటికొండ మహేష్ బాబు,గుడి కమిటీ సభ్యులు రవి,ఎల్లయ్య,లక్ష్మి నరసింహ, పెద్ద దరగయ్య, రమణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సమగ్రాభివృద్ధిపై 50 కమిటీలతో తెలంగాణ జాగృతి సమావేశం

**-ప్రాథమిక నివేదిక సమర్పణ ప్రజాభిప్రాయంతో భవిష్యత్ దిశపై చర్చ**

హైదరాబాద్, జనవరి 19 పల్లె వెలుగు :



తెలంగాణ రాష్ట్ర స్థితిగతులు, సమగ్రాభివృద్ధి, వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటికి పరిష్కారాలు, వనరుల సమర్థ వినియోగంపై అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన 50 కమిటీల సభ్యులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన విస్తృత అంశాలపై చర్చ జరిగింది.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు తమ తమ అధ్యయనాల వివరాలను వివరించి ప్రాథమిక నివేదికను సమర్పించారు. వ్యవసాయం, పరిశ్రమలు, ఉపాధి, విద్య, ఆరోగ్యం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, యువత అవకాశాలు, వనరుల వినియోగం.

మంగళవారం 20-01-2026

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1



# కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం

**అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు.**

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిడెం మోహా న్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్..**



**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 19 (పల్లె వెలుగు)**



కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు మంజూరు చేసి, మారుమూల ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చిడెం మోహన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ అన్నారు. సోమవారం వెంకటాపురంమండల కేంద్రం శివారు బీసీ మర్రిగూడెం పంచాయతీ లో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి, కాంగ్రెస్ నాయకులు హాజరై, ఇంటి యజమాని కుటుంబానికి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అర్హులైన పేదవారికి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం, దశల వారికి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు మోటం రాజేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ అధికారం లోకి వచ్చిన తర్వాత పేదల జీవితాల్లో, తెలుగులు నింపారని, , ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్ సర్వీసు, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు, ఇంకాఅనేక పేదల సంక్షేమ పథకాలు మంజూరు చేసి పేదల కుటుంబాల్లో వెలుగులు నింపారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ మరిగూడెం సర్పంచ్ సురిటి రాజేశ్వరి, కాంగ్రెస్ నాయకులు చిడెం మోహన్ రావు, మండ ల కాంగ్రెస్ ఎఅధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిడెం సాంబశివరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల సాని వేణు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టం సాఇ,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీరాముల రమేష్, నాయకులు గుండమల్ల కిరణ్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు,లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తి విత్తన శుద్ధి కేంద్రాలపై ఆకస్మిక దాడులు



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాల మండలము నందు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్తి విత్తనశుద్ధి కేంద్రాల పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విజిలెన్స్ వ్యవసాయ అధికారి విశ్వనాథ్ , ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కి.పవన్ కిషోర్ , సబ్ ఇన్స్పెక్టర్ వెంకట ప్రసాద్ మరియు మండల వ్యవసాయ అధికారి, నంద్యాల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో నంద్యాల లోని భవ్య సీడ్స్, శ్రావణలక్ష్మి సీడ్స్ మరియు ఆంధ్రా కాటన్ విత్తన శు ద్ధి కేంద్రాలను తనిఖీలు చేయడం జరిగినది. ఈ తనిఖీల్లో సరైన అనుమతి పత్రాలు లేనందున ఆద్య సీడ్స్ కంపెనీ కి సంబంధించిన 142 క్వింటాళ్ల , సుమారు 91 లక్షల పత్తి విత్తనాలను సీజ్ చేసి 6ఏ కేసు నమోదు చేయడం జరిగినది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నంద్యాలలోని విత్తన శుద్ధి కేంద్రాలు ప్రభుత్వం నుండి అనుమతి పొందిన పత్తి విత్తనాలు మాత్రమే ప్రాసెసింగ్ చేయాలని, లేనిచో విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

# చదువుతోనే సమాజంలో మార్పు విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వ అధిక ప్రాధాన్యత







**నాగర్ కర్నూల్ జిల్లాలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ పర్యటన**

**నాగర్ కర్నూల్, ప్రతినిధి/ శ్రీనివాస్ జనవరి 19(పల్లె వెలుగు) :**

వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న మంత్రి.ఎండబెట్ల వద్ద రూ.10 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన.రూ.2 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన.రూ.1.05 కోట్లతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదుల ప్రారంభం.ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి రూ.9 కోట్లతో శంకుస్థాపన.నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో రూ.10 కోట్లతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన పట్టణ డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధికి రూ.10 కోట్లతో శంకుస్థాపన కేసరి సముద్రం మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధికి రూ.3.14 కోట్లతో పనుల ప్రారంభం.చదువే సమాజ మార్పుకు నాంది మంత్రి దామోదర్ రాజనర్సింహ. విద్య, వైద్య రంగాల బలోపేతమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పునాది.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం.సీఎం రేవంత్ రెడ్డి విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు.రాష్ట్రంలో 109 ట్రామా కేంద్రాలు, 37 ప్రణామ్ కేంద్రాల ఏర్పాటు.రూ.200 కోట్లతో 105 ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, ఆధునిక పరికరాల విస్తరణ.అభివృద్ధి పనులు గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు.విద్యార్థులతో మంత్రి ముఖాముఖి కార్యక్రమం.ఐఏఎస్, డాక్టర్లు, ఇంజినీర్లు, ఆర్మీ లక్ష్యాలతో ముందుకు సాగుతున్న విద్యార్థులు.క్రమశిక్షణ, నిరంతర శ్రమతో విజయం సాధించాలన్న మంత్రి సూచనలు.ఎంపీ డాక్టర్ మల్లు రవి వ్యాఖ్యలు.సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజలే ప్రభుత్వాన్ని నడుపుతున్నారు.జిల్లాలో 27 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం.ఉచిత విద్యుత్, రైతు భరోసా, రుణమాఫీతో రైతులకు మద్దతు.ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు.స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి వ్యాఖ్యలు.నాగర్ కర్నూల్‌ను విద్యా హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం.రెండేళ్లలో రూ.1000 కోట్ల అభివృద్ధి పనులు త్వరలో నాగర్ కర్నూల్‌కు ఇంజినీరింగ్ కళాశాల అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ వ్యాఖ్యలు.విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళ సంక్షేమానికి ప్రభుత్వం అండ.విద్యార్థులు ఉన్నత స్థానాల్లో రాణించాలని ఆకాంక్ష.245 మహిళా సంఘాల సభ్యులకు రూ.7.80 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యుల పాల్గొనడం జరిగింది..

# మహిళలకు సంక్షేమ పథకాలలో పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం: మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి





**ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు**

**మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ.**

**కేసముద్రం, జనవరి 19(పల్లె వెలుగు):**

ప్రజా పాలనలో భాగంగ అమలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మహిళలకే పెద్ద పీట వేస్తుందని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. సోమవారం కేసముద్రం మండల పరిషత్ ఆవరణలోని రైతు వేదికలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపల్ పరిధి గ్రామాలలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. కేసముద్రం మున్సిపల్ కమీషనర్ టి.శ్రీనివాస రావు అధ్యక్షత వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ గంట సంజీవ రెడ్డి హాజరై ప్రసంగించారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గమనించాలన్నారు. కోట్ల రూపాయలతో మండలంతో పాటు మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గతంలో ఎన్నో ఇబ్బందులు పడ్డామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో చిన్న తప్పు కూడా జరగదనీ, రాబోయే రోజుల్లో ప్రతీ సందర్భంలో ప్రభుత్వానికి అండగా ఉండాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మహిళలను కోరారు. అంతే కాకుండా మెప్మా కేసముద్రం మున్సిపాలిటీ మహిళా శక్తి-సాధించిన విజయాలను అధికారులు వివరించారు. మున్సిపల్ పరిధిలోని 491 స్వయం సహాయక సంఘాలలో 5038 సభ్యులు ఉన్నారని, 21 కొత్త సంఘాలను ఏర్పాటు, బ్యాంకు లింకేజ్ ద్వారా 344 గ్రూపులకు 67.70 కోట్లు రూపాయల బ్యాంకు రుణాలు మంజూరు, 2023-2025 సంవత్సరంలో 399 గ్రూప్ లకు రూ.140.10 కోట్లు మంజూరు, 75 ఎంటర్ ప్రైజ్ యూనిట్లు ఏర్పాటు, 1 ఇందిరా మహిళా శక్తి కాంటీన్ యూనిట్ ఏర్పాటు, 582 స్కూల్ యునిఫాం కట్టుటకు (30) మంది మహిళలకు ట్రైనింగ్ పూర్తి, శ్రీ నిధి సురక్ష క్లెయిమ్ క్రింద 6 క్లెయిమ్ లకు రూ.20 లక్షల మంజూరు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మహిళా సంఘాల సభ్యులను నియమించి 13 స్కూల్ లలో సంరక్షణ, నిర్వహణ పనులు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, ఆర్ టి ఏ సభ్యుడు రావుల మురళీ, మార్కెట్ డైరెక్టర్ వసంత రావు, సీనియర్ నాయకులు దస్రు నాయక్, ఇనుగుర్తి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కూరెళ్ళి సతీష్, డిఎంసి విజయ, పట్టణ సమైక్య అధ్యక్షురాలు అనితతో పాటు ఆర్ ఏ లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి టెండర్లలో భారీ కుంభకోణం

**- సీఎం, మంత్రుల వాటాల పంచాయతీలపై మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణలు**



**హైదరాబాద్, జనవరి 19 పల్లె వెలుగు:**

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి హరీష్ రావు సింగరేణి టెండర్ల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు చేశారు. సింగరేణి టెండర్లలో భారీ కుంభకోణం జరుగుతోందని, ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య వాటాల పంచాయతీలు సాగుతున్నాయని ఆయన ఆరోపించారు. త్వరలోనే మరికొన్ని దిమ్మదిరిగే విషయాలు బయటపెడతామని స్పష్టం చేశారు.నైనీ బ్లాక్ టెండర్ల రద్దుపై మాట్లాడిన హరీష్ రావు, కాంట్రాక్టు సైట్ విజిట్ విధానం పేరుతో నూతన పద్ధతిని తెచ్చారని అన్నారు. ఈ విధానం తెలంగాణలోనే కాదు, దేశంలో ఎక్కడా లేదని, వెస్ట్రన్ కోల్ ఫీల్డ్, కోల్ ఇండియా సంస్థల్లో కూడా లేదని తెలిపారు. రేవంత్ ప్రభుత్వం వచ్చిన తరువాత 2024లో ఈ విధానాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు.ఈ సైట్ విజిట్ విధానం అమల్లోకి వచ్చిన తరువాత తొలి లబ్దిదారుడు ముఖ్యమంత్రి బంధువు సుజన్ రెడ్డి అని, ఆయన కంపెనీ శోదా కన్స్ట్రక్షన్‌కు సర్టిఫికేట్ ఇచ్చిన వెంటనే మొదటి టెండర్ దక్కిందని హరీష్ రావు పేర్కొన్నారు. ఈ విధానం వచ్చాక సింగరేణిలో ఆరు టెండర్లు ప్లస్ ఏడు శాతం నుంచి ప్లస్ పది శాతం వరకు తమ అనుయాయులకు కట్టబెట్టారని ఆరోపించారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
మంగళవారం 20-01-2026

# గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక మేడారం జాతర

**ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించాలి.**

**టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్.**





కేసముద్రం, జనవరి 19(పల్లె వెలుగు)

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న మేడారం జాతరకు మూడు రోజులు సెలవులు ప్రకటించాలని కోరుతూ టిపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో సోమవారం కేసముద్రం గ్రామ ప్రాథమిక పాఠశాలలో, ప్రధాన కార్యదర్శి నరసింహరాజు నేతృత్వంలో అర్పణపల్లి పాఠశాలలో మధ్యాహ్నం భోజన సమయంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరను ప్రపంచంలో రెండవ అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తించారనీ, ఈ జాతరలో గత సంవత్సరాల గణాంకాల ప్రకారం లక్షలాది మంది భక్తులు తెలంగాణ వ్యాప్తంగా మాత్రమే కాకుండా దేశ విదేశాల నుంచి కూడా వచ్చి దర్శించుకున్నారని గుర్తు చేశారు. ఇది కేవలం ఆధ్యాత్మిక ఉత్సవం మాత్రమే కాకుండా, గిరిజన సంప్రదాయాలకు ప్రధాన ప్రతీక అని, తెలంగాణ సంస్కృతికి మూల స్తంభం అని వివరించారు. ఈ జాతర సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామీణ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో దైవ దర్శనం చేసుకుంటారన్నారు. ఇప్పటివరకు అన్ని ప్రభుత్వాలు సమ్మక్క, సారక్క తల్లులు ఇద్దరు కొలువుదీరిన మరుసటి రోజును సెలవు దినంగా ప్రకటిస్తూ వస్తున్నాయని, దీనివల్ల అందరూ మేడారం జాతరకు వస్తూ ఉండడం వలన లక్షలాది మంది ప్రజలు పాల్గొనే కారణంగా ట్రాఫిక్ సమస్యలు, కష్టతర ప్రయాణం, వసతి సౌకర్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, దర్శన సమయంలో కిక్కిరిసిన జనాభా వల్ల పిల్లలకు దర్శన భాగ్యం కూడా కలగట్లేదని అన్నారు. ఇది కుటుంబ సమేతంగా వెళ్లాల్సిన జాతర అనీ, పిల్లలకు సెలవులు ఇవ్వందే వాళ్ళు జాతరకు వెళ్ళరని, వారి సెలవులకై వేచి చూసి, సెలవులు ఇచ్చాక మాత్రమే జాతరకు తరలి వెళ్తారన్నారు. మూడు రోజులు సెలవులు ఉంటే పబ్లిక్ ఇంత పోటెత్తరని, జాతరను కూడా ఎంజాయ్ చేస్తారని, ఇది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తెలంగాణ సంస్కృతిని అర్థం చేసుకునే గొప్ప అవకాశం అన్నారు. ఈ నెల 28న సారక్క తల్లి, 29న సమ్మక్క తల్లి గద్దెల పైకి కొలువుదీరుతారని, 30న భక్తుల మొక్కులందుకొని తిరిగి 31న వన ప్రవేశం చేస్తారనే విషయం అందరికీ తెలిసిందేనన్నారు. కావున ప్రభుత్వం ప్రజా ఆకాంక్షను గౌరవించి మేడారం జాతర సందర్భంలో తల్లులు కొలువుదీరే మూడు రోజులు ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు అధికారికంగా సెలవులు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, కార్యదర్శులు వీసం నర్సయ్య, ఊటుకూరి ప్రణయ్ కుమార్, ఉపాధ్యాయులు అప్పాల నాగరాజు, నరసింహస్వామి, భూక్య శ్రీను, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్&బి ఇంజనీరింగ్ చీఫ్ జె. మోహన్ నాయక్ కి సన్మానం

**ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ చీఫ్ జె మోహన్ నాయక్ గారికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా పక్షాన ఘనంగా సన్మానం.**

ములుగు జిల్లా బ్యూరో, జనవరి 19 (పల్లె వెలుగు)



మేడారం టెంపుల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ గా ఆర్&బి ఇంజనీర్ ఇన్ చీఫ్ జె. మోహన్ నాయక్ఆధ్వర్యంలో ఆలయ నవీనీకరన మరియు అభివృద్ధి పనులను సకాలంలో విజయవంతం గా పూర్తి చేసిన సందర్భంగా మేడారం లో పనుల ప్రగతి పై ఇంజనీర్ ఇన్ చీఫ్ రివ్యూ చేశారు. ఇలాంటి చారిత్రక ఘట్టం లో రహదారులు మరియు భవనాలు శాఖ ఇంజనీర్ లు బృహత్తర బాధ్యత లు నిర్వహించడం అనుకున్న సమయంలో పూర్తి చేయడం రహదారులు మరియు భవనాలు శాఖ కు గర్వకారణం అవుతుంది అని రాష్ట్ర నలుమూలల నుండి మేడారం విచ్చేసి న ఆర్&బి ఇంజనీర్ లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నుండి జిల్లా అధ్యక్షులు ఏం సంపత్ రావు సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, కిరణ్ కుమార్ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రహీం రాజు, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు మేడారం గద్దెల పునర్నిర్మాణం కోసం పని చేసిన ఇంజనీర్స్ రాఘవ రెడ్డి ఎస్ఈ, సురేష్ బాబు ఈ ఈ, బి శ్యాంసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ములుగు జిల్లా, రాజు పడియా డిఈ ఈ, ఏ ఈ ఈ లు నాగరాజు, రత్న శేఖర్, రాకేష్ సాయి తేజ అవినాష్ వెంకటేష్ లను ఘనంగా సన్మానించారు. మేడారం జాతర పూర్తయ్యే వరకు ఇలాంటి ఆటంకాలు జరగకుండా అధికారులు అందుబాటులో ఉండి పర్యవేక్షించాలని మోహన్ నాయక్ అధికారులకు సూచించారు.

# వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి






**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క.**

ములుగు జిల్లా బ్యూరో, జనవరి 19(పల్లె వెలుగు)

మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర(పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మహిళ సంఘాలలో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా చూడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియచేపడతామని, అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ సంపత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం పుణ్యక్షేత్రం పునరుద్ధరణ పూర్తి

**-సమ్మక్కసారలమ్మ ఆలయాన్ని ప్రజలకు అంకితం చేసిన సీఎం**



మేడారం, జనవరి 19 (పల్లె వెలుగు)

ఆదివాసీల అతిపెద్ద పండుగగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్కసారలమ్మ పుణ్యక్షేత్రం పునరుద్ధరణ పనులు పూర్తికావడంతో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ పవిత్ర క్షేత్రాన్ని అధికారికంగా ప్రజలకు అంకితం చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా హాజరై, సమ్మక్కసారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. దాదాపు వెయ్యేళ్ల వీరగాథకు, గిరిజనుల జాతి వారసత్వ సంపదకు అద్దం పట్టేలా పునరుద్ధరించిన గద్దెలు, ఆలయ ప్రాంగణం ఈ సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. పునఃప్రారంభం అనంతరం అమ్మవార్లకు ముఖ్యమంత్రి నిలువెత్తు బంగారాన్ని సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. సంప్రదాయ హుందాతనాన్ని కాపాడుతూ ఆధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న ఈ పుణ్యక్షేత్రం గిరిజన సంస్కృతి గొప్పతనాన్ని మరింత వెలుగులోకి తెచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రివర్గ సహచరులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు గద్దెల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల ఆరాధ్య దైవాల పరిరక్షణకు, వారి సంస్కృతిసంప్రదాయాల సంరక్షణకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. పునరుద్ధరణ పూర్తైన మేడారం సమ్మక్కసారలమ్మ పుణ్యక్షేత్రం ఇకపై భక్తులకు మరింత సౌకర్యవంతంగా దర్శనాలు కల్పించనుంది. మేడారంలో క్యాబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి విజయవంతం చేసిన అధికారులందరికీ అభినందనలు, హైదరాబాదులో జరిగే క్యాబినెట్ సమావేశాన్ని అడవిలోకి తీసుకొచ్చి ఏర్పాట్లు చేశాము కేవలం క్యాబినెట్సమావేశమే కాదు రాత్రి సీఎం కుటుంబం ఈ క్షేత్రం అభివృద్ధితో గిరిజన ఆధ్యాత్మిక వారసత్వం తరతరాలకు నిలిచిపోతుందని, ఎలాంటి చిన్న లోపల లేకుండా విజయవంతం చేసిన జిల్లా అధికార యంత్రాంగానికి అభినందనలు తెలిపారు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలందరికీ కృతజ్ఞతలు. మేడారం జాతర విశ్వవ్యాప్తంగా మరింత ఖ్యాతి గడిస్తుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

# మేడారంలో హరిత హోటల్లో మంత్రి సీతక్క మీడియా సమావేశం

**-మంత్రి సీతక్క**

ములుగు జిల్లా బ్యూరో, జనవరి 19 (పల్లె వెలుగు)



సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్నిప్రారంభించేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు మంత్రి సీతక్క తెలిపారు గద్దెల ప్రాంగణ ప్రారంభంతో ఒక ఘట్టం ముగిసింది ఈ బుధవారం నాడు మండే మెలిగే పండుగ మొదలవుతుంది.మండే మెలిగే పండుగ నుంచి నిండు పండగ వరకు ఇదే రకంగా విజయవంతం చేయాలని తల్లుల కీర్తిని ప్రపంచానికి చాటేలా కవరేజ్ చేసిన మీడియా సోదరులందరికీ ధన్యవాదాలు,మేడారంలో క్యాబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి విజయవంతం చేసిన అధికారులందరికీ అభినందనలు,హైదరాబాదులో జరిగే క్యాబినెట్ సమావేశాన్ని అడవిలోకి తీసుకొచ్చి ఏర్పాట్లు చేశాము కేవలం క్యాబినెట్సమావేశమే కాదు రాత్రి సీఎం కుటుంబం, మంత్రుల కుటుంబాలు ఇక్కడ బస చేయడంరెండు రోజులపాటు ఇక్కడ యావత్ క్యాబినెట్ ఉండడం, క్యాబినెట్ సమావేశాన్ని ఇక్కడే ఏర్పాటు చేసి పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ప్రకటించడం ములుగుకు గర్వకారణంగా ఉందని,క్యాబినెట్ సమావేశాన్ని సక్సెస్ చేసిన అధికార యంత్రంగా అందరికీ శుభాభివందనాలు అని కొనియాడారు.అటెండర్ నుంచి చీఫ్ సెక్రటరీ వరకు, హోంగార్డుల నుండి డీజెపి వరకు.. కష్టపడి పనిచేసి క్యాబినెట్ సమావేశాన్ని, సీఎం పర్యటనను విజయవంతం చేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు, నిన్న క్యాబినెట్ సమావేశం, నేడు గద్దెల ప్రాంగణ ప్రారంభోత్సవం, సీఎం మంత్రుల దర్శనాల సందర్భంగా ఎక్కడ ఎలాంటి చిన్న లోపల లేకుండా విజయవంతం చేసిన జిల్లా అధికార యంత్రాంగానికి అభినందనలు తెలిపారు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలందరికీ కృతజ్ఞతలు.సమ్మక్క సారలమ్మ కీర్తి స్ఫూర్తి నీ నింపుకొని మహిళలు ఎన్నో విజయాలు సాధించేందుకు సీఎంతో పాటుగా పెద్ద ఎత్తున మహిళలకు దర్శనాలు.గిరిజనుల జాతి వారసత్వ సంపదకు అద్దం పట్టేలా పునరుద్ధరించిన గద్దెలు, ఆలయ ప్రాంగణం ఈ సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. చేయించాము అని ఉన్నారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com